ప్రజాశక్తి

మంగళవారం 1 ఏప్రిల్ 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

పట్టని బాధితుల గోస

◆ అచ్యుతాపురం - అనకాపల్లి రోడ్డు విస్తరణపై సర్వత్రా ఆందోళన

◆ పరిహారం తేల్చకుండానే మంత్రి లోకేష్ శంకుస్థాపన

◆ నగదు బదులు టిడిఆర్ బాండ్లు జారీ

రోడ్డు విస్తరణ పనుల శిలాఫలకం వద్ద మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి/మునగపాక, అచ్యుతాపురం విలేకరులు

అచ్యుతాపురం - అనకాపల్లి రోడ్డు విస్తరణలో భూములు, స్థలాలు, ఇళ్లు కోల్పోయే వారికి పరిహారం చెల్లింపుపై స్పష్టత ఇవ్వకుండానే, వారి ఆమోదం తీసుకోకుండానే రోడ్డు విస్తరణ పనులకు రాష్ట్ర విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఆర్అండ్‌బికి చెందిన ఈ రహదారి విస్తరణలో ఆస్తులు పోయిన వారికి నగదు బదులు ట్రాన్స్‌ఫర్‌బుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టిడిఆర్) బాండ్లను ఇచ్చి చేతులుదులుపుకొనేందుకు ప్రభుత్వం విఎం ఆర్‌డిఎను రంగంలోకి దించింది. ఆ సంస్థ టిడిఆర్‌లు తప్ప నగదు ఇవ్వదని ప్రచారం చేయడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించే వరకు తమ భూములు, స్థలాలు, ఇళ్లు విడిచిపెట్టేది లేదని చెబుతున్నప్పటికీ, వారిని భయపెట్టి అంగీకరింపజేసే పని కూటమి నాయకులు చేస్తున్నారు.

తమకు నగదు రూపంలో పరిహారం చెల్లించాలని యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ దృష్టికి బాధితులు తీసుకెళ్లారు. నగదు చెల్లింపుపై హామీ ఇవ్వకుండా రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయించడంతో బాధితులు ఆయనపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భూ సేకరణ భారం ప్రభుత్వంపై లేకుండా టిడిఆర్ బాండ్లుతో రోడ్డు విస్తరణ చేపట్టాలన్న ప్రభుత్వ వ్యూహాన్ని బాధితులకు చెప్పకుండా ఎమ్మెల్యే విజయ్‌కుమార్ దాచిపెడుతున్నారు. అందుకు విఎంఆర్‌డిఎను అడ్డంపెట్టి బాధితుల చేతుల్లో బాండ్లు పెట్టించి తప్పుకోవాలని చూస్తున్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారాన్ని నగదు కింద చెల్లిస్తేనే తమకు న్యాయం జరుగుతుందని బాధితులు అంటున్నారు. అయితే వారి న్యాయమైన డిమాండ్‌ను సిపిఎం తప్ప ఎవరూ వినిపించుకున్నట్లు లేదు. అటు అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్‌గానీ, ఇటు ప్రభుత్వాధికారులుగానీ ఎవరూ తమ గోడు వినిపించుకోవడంలేదని బాధితులు వాపోతున్నారు. ప్రస్తుతమున్న రోడ్డును వంద అడుగులకు విస్తరించాలన్న మిగతా 2లో..

పోలీసు నిర్బంధం

లోకేష్ పర్యటన నేపథ్యంలో సిపిఎం నేతల అరెస్టు వార్త 2లో..

విశాఖలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిములు

ఘనంగా రంజాన్ వేడుకలు

వార్త 7లో..

రూ.510 కోట్ల ఆస్తి పన్ను వసూలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.510 కోట్ల ఆస్తి పన్నును వసూలు చేసినట్టు జిల్లా కలెక్టర్, జివిఎంసి ఇన్‌ఛార్జి కమిషనర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 ఆర్థిక సంవతరంలో ఆస్తి పన్ను రూ.454 కోట్లు వసూలు కాగా ఈసారి దాన్ని అధిగమించినట్టు పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో అందరూ పన్నుల వసూళ్లకు కృషి చేయడం వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు.



అమృతమూర్తికి
ద్వితీయ వర్ధంతి
మీ దృఢ సంకల్పం, కార్యదక్షత
మాకు ఆదర్శనీయం...
మీ ఆలోచనా దృక్పథం
మాకు స్ఫూర్తిదాయకం.
మీరు పంచిన ప్రేమామృత,
మాధుర్యాలు ఎన్నటికీ మరువలేనివి
మీరు మా నుండి భౌతికంగా దూరమైనా...
మీ మధురస్మృతులు మా మదిలో
మెదులుతూనే ఉంటాయి.
కామ్రేడ్ జి.సుబ్బారావు గారు
సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు, గాజువాక
భార్య: గొల్లపల్లి మణి
కుమారులు: జి.సతీష్‌బాబు, జి.శిరీష్‌బాబు
కోడళ్ళు: జి.శిరీష, జి.అనూష
మనవళ్ళు: జి.శ్రీరామ సుధీర్, జి.శ్రీమణి సుభాష్, సాకేత్, సుషాంత్, జి.ఎస్. అభిరామ్,
మనవరాలు : జి.ఎస్.ఎల్.దీక్షిత
కుమార్తె: జి. రామసుబ్బలక్ష్మీ
అల్లుడు: జి.సుబ్రహ్మణ్యకుమార్
మరియు కుటుంబసభ్యులు

ద్వితీయ వర్ధంతి
అను నిత్యం తపిస్తూ, అధ్యయనం చేస్తూ,
చైతన్య పరుస్తూ,
నిత్యం మా ముందు కదలాడే మిత్రమా
కా॥ జి.సుబ్బారావు గారు మీరు లేనిలోటు
పూడ్చలేనిదని తెలుసు... అయినా మీ స్ఫూర్తి మమ్మల్ని
ముందుకు నడిస్తూనే ఉంటుంది.
కామ్రేడ్ జి.సుబ్బారావు గారు
సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు, గాజువాక
కామ్రేడ్ మీకివే
మా కన్నీటి వీడ్కోలు
Dr. Manchala Ramesh Kumar
M.B.B.S. Dip.Diab (Yugoslavia) Post Doctoral
C.C. Diabetic Foot Surgery (AIMS)
MVR DIABETES - FOOT CARE & EMERGENCY HOSPITAL
యం.వి.ఆర్. డయాబిటీస్ - పాద సంరక్షణ మరియు అత్యవసర చికిత్స హాస్పిటల్
100ft Road, Opp. GVMC Zone-VI Office, Chinagantyada, Gajuwaka, Visakhapatnam-26. Ph: 98488 42728, 98488 46598

ద్వితీయ వర్ధంతి
నిజమైన నాయకుడు మన హృదయము నుండి
ఎన్నడూ వీడిపోరు. మీ యొక్క జీవిత విలువలు,
మీ విధేయుత, ఔన్నత్యం, దయాగుణం మీ చిరునవ్వు
మరియు ప్రేమ ఎన్నటికీ చెరిగిపోనివి.
అవే మాకు స్ఫూర్తి...
మా హృదయాలలో మీరు
చిరస్థాయిగా నిలిచిపోతారు.
కామ్రేడ్ జి.సుబ్బారావు గారు
సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు, గాజువాక
NAIDU GCS - Chief Patron
RAJU PSN - President
SATYA RAO S - Vice President
SATYAVATHI Y - Secretary
KRISHNA MOHAN K - Jr. Secretary
SUBBARAJU SVS - Treasurer
SRINIVAS A - Member
SRINIVASA RAO SDVS - Member
VENKATESWARA RAO N - Member
మరియు కాలనీ వాసులు
SUWA SHEELANAGAR UPKEEP & WELFARE ASSOCIATION
Regd. No. 170 / 2011

ఉద్యమనేత..కామ్రేడ్ గొల్లపల్లి సుబ్బారావు గారు
ద్వితీయ వర్ధంతి
మీ నిజాయితీ, సమరశీలత,
సమయస్ఫూర్తి, పట్టుదలతో చేసిన
మీ త్యాగాలు మరువరానివి.
మీ ఆశయాలను మున్ముందుకు
తీసుకువెళతామని
మీకు ఘనమైన నివాళులు అర్పిస్తున్నాం...
కామ్రేడ్ జి.సుబ్బారావు గారు
అధ్యక్షులు
జివియంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు)
పి.వెంకటరెడ్డి - గౌ॥ అధ్యక్షులు
టి.నూకరాజు - అధ్యక్షులు
ఊరుకూటి రాజు - ప్రధాన కార్యదర్శి
యమ్. సూరీడు - కోశాధికారి
బి.రత్నం - వర్కింగ్ ప్రెసిడెంట్
వి.కృష్ణారావు - ఆర్గనైజింగ్ సెక్రటరీ
ఎం.వి.ప్రసాద్‌రావు - డిప్యూటి జనరల్ సెక్రటరీ
గొలగాని అప్పారావు - సీనియర్ వైస్ ప్రెసిడెంట్
వైస్ ప్రెసిడెంట్స్: ఎస్.ఇంధివర, బి.రాజు (భీమిలి), ఎస్.రామప్పడు (మధురవాడ), సిహెచ్.శేషుబాబు (మధురవాడ), పి.అప్పలరాజు (జగదాంబ), ఎస్.రమణ (కంచరపాలెం), ఆర్.లక్ష్మణమూర్తి (మల్కాపురం), ఓ.అప్పారావు (కంచరపాలెం), వి.మహేశ్వరి (కంచరపాలెం), ఇ.ఆదినారాయణ (యు.జి.డి), డి.శంకరరెడ్డి (నీటి సరఫరా), బి.శ్రీనివాసరావు (మలేరియా), సిహెచ్.కిరణ్‌కుమార్ (పార్కులు), పి.అనిల్ కుమార్ (క్లాప్ డ్రైవర్), ఎన్.అజయ్ (అనకాపల్లి)
కార్యదర్శులు: జె.ఆర్.నాయుడు (మద్దిలపాలెం), జి.వరలక్ష్మి (మద్దిలపాలెం), ఎం.ఈశ్వరరావు (జగదాంబ), పి.వెంకటలక్ష్మి (జగదాంబ), కె.రమణ (మల్కాపురం), ఎన్.ఉమా (మల్కాపురం), ఎస్.గణేష్ (గాజువాక), ఎన్.మీనాక్షి (గాజువాక), బి.రాము (గాజువాక), కె.సత్యవతి (అగనంపూడి), జి.లలిత (పెందుర్తి), ఆర్.శ్రీనువాస్ (నైట్ ప్యాకేజీ), కె.వెంకటరావు (నీటి సరఫరా), పి.రాజశేఖర్ (వెటర్నరీ), పి.సురేష్ (క్లాప్ డ్రైవర్)
గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్
(CITU అనుబంధం)
సిఐటియు కార్యాలయం, ఎన్.పి.ఆర్.భవన్, జగదాంబ సెంటర్, ఎల్లమ్మతోట, విశాఖ-20



ద్వితీయ వర్ధంతి
అభ్యుదయపథంలో నడిచిన మీరు... ఎందరినో ఆ దారిన నడిపారు...
ప్రజాహిత సమాజాన్ని కోరిన మీరు... ప్రతిక్షణం అందుకొరకు పోరాడారు...
శ్రీ జి.సుబ్బారావు గారికి
విప్లవాంజలి!
కామ్రేడ్ జి.సుబ్బారావు గారు
సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు, గాజువాక
జి.సత్యానందరావు, డి.అప్పారావు
ఐ.గాంధీ, వై.శరత్‌చంద్ర,
జి.మణి, వై.సత్యవతి
సిపిఎం పార్టీ శాఖ సభ్యులు - షీలానగర్

మొదటి పేజీ తరువాయి..

పట్టని బాధితుల గోస

ఆలోచనలో ఆర్అండ్బి అధికారులుండగా, 150 అడుగులకు రోడ్డును విస్తరించాలని విఎంఆర్డిఎ మాస్టర్ ప్లాన్లో వుందని ఎమ్మెల్యే చెబుతున్నారు. పరిహారం నుంచి విస్తరణ వరకు స్పష్టత లేకుండానే రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. గత ప్రభుత్వం తమకు అనుకూలంగా తయారు చేయించుకున్న విఎంఆర్డిఎ మాస్టర్ప్లాన్ను రద్దుచేసి కొత్తగా తయారుచేయించాలన్న ఆలోచనలో కూటమి ప్రభుత్వం వుంది. దీనిపై ఓ నిర్ణయం తీసుకోవాల్సివుండగానే రోడ్డు విస్తరణపై ఎందుకింత గాబరా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

రోడ్డు విస్తరణలో ఏ గ్రామంలో ఎవరి భూమి, స్థలం, ఇళ్లు, షాపులు ఎంతవరకు పోతున్నాయనే తుది జాబితా నేటికీ తయారుచేయలేదు. ప్రయివేటు భూమి, డి పట్టా, గ్రామ కంఠంలోని స్థలాలు, ఆ స్థలాల్లోని ఇళ్లు, షాపులకు ఏ ప్రాతిపదికన విలువ కట్టి పరిహారం చెల్లిస్తారో బాధితులకు చెప్పలేదు. విస్తరణలో నష్టపోయిన భాగానికే పరిహారం ఇస్తారా ? వినియోగించడానికి పనికిరాని మిగిలిన భాగానికి కూడా పరిహారం చెల్లిస్తారా ? అనే స్పష్టత ఇవ్వకపోవడంతో యజమానుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. భూ సేకరణ భారం తగ్గించుకొనేందుకు తెరపైకి తెచ్చిన టిడిఆర్ విధానంతో నిర్మాణదారులకు తప్ప గ్రామీణ ప్రాంతంలోని భూములు, స్థలాలు, ఇళ్లు పోగొట్టుకున్న బాధితులకు ప్రయోజనం ఉండదు. విఎంఆర్డిఎ జారీచేయబోయే టిడిఆర్లను అమ్ముకోవడానికి భవిష్యత్లో బాధితులు అనేక అవస్థలు పడాల్సివస్తుంది. టిడిఆర్లు అమ్ముకోవడానికి ఎంతకాలం పడుతుందో, ఏ నిర్మాణదారుడు ఎంతకు కొనుగోలు చేస్తారో ? తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. నేరుగా టిడిఆర్లు అమ్ముకోలేని వారంతా బాండ్లు అమ్మకానికి ఇతరులపై ఆధారపడాల్సి వస్తుంది.

నగదు చెల్లించాలి

రోడ్డు విస్తరణలో టిడిఆర్ బాండ్లు జారీచేస్తే యజమానులు తీవ్రంగా నష్టపోతారు. బాండ్లు జారీపేరుతో ప్రభుత్వం బాధితులను రోడ్డున పడేసేలా వుంది. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూములు, స్థలాలు, ఇళ, ఉపాధి కోల్పోయిన వారికి నగదు రూపంలో పరిహారం చెల్లించాలి. లేదంటే బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం.

ఆర్.రాము, సిపిఎం అచ్యుతాపురం మండల కార్యదర్శి

తల్లికి వందనం ఎక్కడ ? 96 గజాల స్థలం ఏదీ?

వినూత్నంగా నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కూటమి ప్రభుత్వమిచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై సిపిఎం జగదాంబ జోన్ కమిటీ వినూత్న నిరసనకు దిగింది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని జోన్ కమిటీ కన్వీనర్ ఎం.సుబ్బారావు ఆధ్వర్యంలో జగదాంబ జంక్షన్లో ఈ కార్యక్రమం చేపట్టారు. 'తల్లికి వందనం ఎక్కడ ? 96 గజాల స్థలం ఏదీ ? మహిళలకు ఇవ్వాల్సిన రూ.15 వేలు ఎవరి ఖాతాలో పడ్డాయి ?గ్యాస్ సిలిండర్ల డబ్బులు ఎంత మందికి వచ్చాయి ? మహిళలకు ఉచిత బస్సు తుస్సేనా ? కరెంటు ఛార్జీలు పెంచబోమని ఇప్పుడేం చేశారు ? స్మార్ట్ మీటర్ల పరిస్థితి ఏంటి ? అన్న ప్రశ్నలను కూటమి ప్రభుత్వంపై సంధిస్తూ సిపిఎం సీనియర్ నాయకులు వై.రాజు రూపొందించిన కళాఖండాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.మణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. సూపర్ సిక్స్ నెరువేరుస్తామని, విశాఖ స్టీల్ ప్లాంట్ను ప్రైవేటీకరణ చేయబోమని, సొంత గనులు ఇప్పించే బాధ్యత తీసుకుంటామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ సొంత గనుల కోసం మాట్లాడకపోవడం సిగ్గు చేటన్నారు. మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ మత్స్యకారుల వేట నిషేధ కాలంలో ఇచ్చే భృతిని రూ.20 వేలకు పెంచి నేటికీ ఇవ్వకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కె.సంతోష్ కుమార్, గణేష్ కుమార్, సంజయ్, సిఐటియు నాయకులు చంద్రమౌళి, ,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కె.నర్సింగరావు, సిమ్మనాయుడు, రామకృష్ణారావు, ఎం.సూరీడు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'ఉక్కు' దీక్షలు

ప్రజాశక్తి - ఉక్కునగరం : పోరాటాలతో విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకుంటామని సిఐటియు నాయకులు రొంగలి వెంకటరావు అన్నారు. స్టీల్ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 1508వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యకర్తలు, ఉక్కు కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ స్టీల్ప్లాంట్కు కేంద్రం సొంత గనులు కేటాయించాలన్నారు. సెయిల్లో విలీనం చేసి పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడపాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్ల నుంచి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను అకారణంగా ఉద్యోగాల నుంచి తొలగించడం అన్యాయమన్నారు.

విశాఖ కలెక్టరేట్ : మోడీ ప్రైవేటీకరణ విధానాలను ఉద్యమాలతో తిప్పి కొడతామని ఐద్వా జిల్లా కార్యదర్శి వై.సత్యవతి అన్నారు. స్టీల్ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన తలపెట్టిన రిలే దీక్షలు సోమవారానికి 1460వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఐద్వా నాయకులు, కార్యకర్తలు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆమె మాట్లాడుతూ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు జరుగుతున్న కుట్రలను తెలియజేశారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ కన్వీనర్ పి.మణి, ఐద్వా జిల్లా నాయకులు కె.కుమారి, బి.భారతి, సుజాత, కె.మణి, బి.సత్యవతి పాల్గొన్నారు.

పోలీసు నిర్బంధం

లోకేష్ పర్యటన నేపథ్యంలో సిపిఎం నేతల అరెస్టు

సోమునాయుడును అరెస్టు చేసి వాహనం ఎక్కిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి/అచ్యుతాపురం విలేకరి

ప్రజా సమస్యలు వెలుగులోకి రానీయకుండా గత ప్రభుత్వం అనుసరించిన నిర్బంధ పద్ధతులనే కూటమి ప్రభుత్వమూ కొనసాగిస్తోంది. ప్రజల సమస్యలను మంత్రులకు తెలియజేసే ప్రజాస్వామిక వాతావరణం లేకుండా చేస్తోంది. రాష్ట్ర విద్య, ఐటి శాఖ మంత్రి లోకేష్ సోమవారం అచ్యుతాపురం వచ్చిన సందర్భంగా అచ్యుతాపురం - అనకాపల్లి రోడ్డు విస్తరణ బాధితుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లాలనుకున్న సిపిఎం నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ చర్యను పలువురు ఖండించారు.

అసలేం జరిగిందంటే..

రహదారి విస్తరణలో భూములు, గృహాలు కోల్పోతున్న వారికి టిడిఆర్ బాండ్లు వద్దని, నగదు చెక్కు రూపంలో పరిహారం ఇవ్వాలని తిమ్మరాజుపేట జంక్షన్లో సిపిఎం నాయకులు, బాధితులు ఆందోళనకు దిగారు. మానవహారం చేపట్టారు. పరిహారం కోసం పెద్దపెట్టున నినదించారు. తమ డిమాండ్లను తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్.రాము, కర్రి అప్పారావు, బుద్ధ రంగారావు, కె.సోమునాయుడు, నిర్వాసితులు ఆడారి సూర్యనారాయణ, ఆడారి శివ, అప్పలనాయుడు, బత్తిని సింహాచలం, పోలార్పు గణేష్, ఆడారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఆందోళన విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని సిపిఎం నాయకులు కర్రి అప్పారావు, సోమునాయుడులను అరెస్టు చేశారు. పోలీసుల అరెస్టు నుంచి తప్పించుకొనే క్రమంలో సిపిఎం అచ్యుతాపురం మండల కార్యదర్శి ఆర్.రాము కాలికి గాయమైంది. రోడ్డు బాధితుల న్యాయమైన సమస్యను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని సిపిఎం నాయకులు పట్టుబట్టడంతో పోలీసులు వారిని విడిచిపెట్టారు. బాధితుల సమస్యలపై ఇచ్చిన వినతిపత్రాన్ని మంత్రి లోకేష్ తీసుకోకుండా పక్కనున్న జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి రవీంద్రకు ఇవ్వాలని చెప్పడంతో ఆయన దృష్టికి సిపిఎం నాయకులు తీసుకెళ్లారు. తమ ప్రభుత్వంలో గహ నిర్బంధాలు, ముందస్తు అరెస్టులు ఉండవని అసెంబ్లీలో చెప్పిన కొద్ది రోజుల్లోనే హోం మంత్రి వంగలపూడి అనిత సొంత జిల్లా అనకాపల్లిలో ఇలా అరెస్టులకు, నిర్బంధానికి దిగడం పలువురిని విస్మయపరిచింది.

నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు :
- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు

అనకాపల్లి : అనకాపల్లి - అచ్యుతాపురం రోడ్డు విస్తరణ నిర్వాసితులకు న్యాయం చేయాలని అచ్యుతాపురం మండలం తిమ్మరాజుపేటలో శాంతియుతంగా మానవహారం చేస్తున్న నిర్వాసిత నాయకులు కర్రి అప్పారావు, కె.సోమునాయుడులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని, సిపిఎం అచ్యుతాపురం మండల కార్యదర్శి ఆర్.రామును నిర్బంధించడాన్ని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఒక ప్రకటనలో ఖండించారు. మంత్రి నారా లోకేష్ అచ్యుతాపురం రోడ్డు శంకుస్థాపనకు వస్తున్న కారణంగా రెండు రోజులు ముందు నుంచే సిపిఎం, నిర్వాసిత సంఘ నాయకుల ఇళ్లకు వెళ్లి గృహ నిర్బంధం చేయడం, ఫోన్లు చేసి బెదిరించడం, అరెస్టులకు పూనుకోవడం అప్రజాస్వామిక చర్యని పేర్కొన్నారు. ప్రజల తరపున పోరాడుతున్న సిపిఎం నాయకులపై కక్షపూరితంగా వ్యవహరించి, నిర్బంధించి ఉద్యమాలను అణిచివేయాలనుకోవడం మూర్ఖత్వమన్నారు. ఉద్యమాలపై నిర్బంధం మోపితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించకుండా మంత్రి నారా లోకేష్ రోడ్డుకు శంకుస్థాపన చేయడం పేద ప్రజలకు తీవ్ర ద్రోహం చేయడమే అవుతుందన్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టి, పేద ప్రజల భూములు, ఇళ్లు తీసుకొని, ఎస్ఇజెడ్ కంపెనీల లాభాల కోసం కూటమి ప్రభుత్వం పనిచేయడం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని తుంగలో తొక్కడమేనన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ ప్రభుత్వం అడ్డగోలుగా చేస్తున్న భూసేకరణను నిలుపుదల చేసి పేదల పక్షాన నిలబడతామని చెప్పిన కూటమి నేతలు నేడు మాట తప్పుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అనకాపల్లి - అచ్యుతాపురం రోడ్డు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులను సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న వేరొక ప్రకటనలో ఖండించారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A.164/2019 in I.A.786/2018 in O.S.541/2013

Between:
Korada Ammathalli ...Petitioner/Plaintiff
And:
P. Appala Naidu & 3 others ...Respondents/Defendants

NOTICE

To,
R-4: Sri Kona Tirupathi Rao,
R/at D.No.58-18-28,
Buchirajupalem,
Near Rama Krishna Public School,
N.A.D. Junction,
Visakhapatnam-530027.

Please take notice that the above named plaintiff has instituted the above I.A.164/2019 against you and the matter stands posted to **08-04-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **08-04-2025** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
S.V. RAMANA,
Advocate
Visakhapatnam,
Cell: 8501057554

IN THE HON'BLE COURT OF THE V ADDL. DISTRICT AND SESSIONS CUM FAMILY JUDGE AT: VISAKHAPATNAM
F.C.O.P. 854/2024

Between:
Sri Konaparthi Srinivasa Rao ...Petitioner
And:
Smt. Konaparthi Srilakshmi ...Respondent

NOTICE

To, **The Respondent**:
Smt. Konaparthi Srilakshmi,
W/o. Konaparthi Srinivasa Rao,
Hindu, aged 43 years,
R/at D.No.45-10-23,
Jaggarao Bridge, Gollelapalem,
Akkayyapalem, Visakhapatnam.

Please take notice that the above FCOP.854/2024 filed by the petitioner against the respondent for divorce by dissolving the marriage, the Hon'ble Court was pleased to order notice to respondent through this publication and the matter stands posted to **29-04-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **29-04-2025** at **10:30 A.M** in the above Hon'ble Court, failing which the matter will be heard and determined in your absence.

INJETY DIVYA DAS,
Advocate
Visakhapatnam,
Cell: 8121212444

IN THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM
E.P.80/2023 in Dispute No.284/2019

Between:
M/s. Sirivarshini Chit Fund Private Limited, Visakhapatnam ...D.Hr
And:
A.Veena Madhavi & 6 others ...J.Dr's

NOTICE

To,
J.Dr No.1:Smt. Alla Veena Madhavi,
W/o. Alla Raja Rao, Hindu,
aged about 38 years,Occ: Business,
Prop. of S.V.R. Traders,
Shop No.56/A, New Wholesale Vegetable Market, Convent Junction,
Gnanapuram, Visakhapatnam,
R/at. D.No.45-2-60/2/7,
Ramachandra Nagar,
Akkayyapalem,Visakhapatnam.

Please take notice that the Decree Holder has filed the above Execution Petition under Order 21 Rule 54, 64 to 66 of C.P.C. against you for attachment and sale of the schedule property. The above E.P. stands posted to **21-04-2025** for your appearance. Therefore, you are hereby directed to appear before the Hon'ble Court on **21-04-2025** by **10:30 A.M.,** either in person or through an Advocate duly instructed by you, or otherwise the above E.P. will be determined in your absence and against you.

(By Order of the Hon'ble Court)
B.V. RAMANJANEYA RAO,
Advocate
Madhuranagar,Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL DISTRICT & SESSIONS JUDGE AT: VISAKHAPATNAM
APPEAL SUIT No. 57/2022

Between:
Sri Dalli Shankara Reddy ... Appellant
And:
Sri Sadaram Appala Raju & others ... Respondents

NOTICE

To,
R-7: Sri Sadaram Sanjeeva Rao,
S/o. late Appa Rao, Hindu,
aged 45 years, working as Doctor,
Government Hospital, Guntur,
Presently R/at Akkayyapalem,
Visakhapatnam.
R-9: Sri M. Venkata Rao,
S/o. Late Lakshmayya, Hindu,
aged 50 years, R/at D.No.33-23-57,
Chaluvathota, Visakhapatnam.
R-12: A. Kanakamahalakshmi,
W/o. Atthili Lakshmayya, Hindu,
aged 47 years, Rest-do-

Please take notice that the above named appellant filed the above appeal against the decree and order passed in E.A.118/2018 in E.P. 47 of 2003 dated 06-02-2020 by the Principal Senior Civil Judge, Visakhapatnam and the above matter stands posted to **10-04-2025** for your appearance. All of you have to attend either in person or through your counsel on that day at about **10:30 A.M** in the above stated Hon'ble Court, failing which the matter will be decided in your absence.

V.S. PAVAN
Advocate for Appellant,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT AND SESSIONS JUDGE cum M.A.C.T. AT: VISAKHAPATNAM
M.O.P. 550/2019

Between:
Sri Seveti Dinesh ...Petitioner
And:
Sri T.K. Gangadhar & others ...Respondents

NOTICE

To,
R-1: Sri Thikka Krishna Gangadhar, S/o. L.N. Murthy,
R/at D.No.50-30/7,
B.S. Layout, Seethammadhara,
Visakhapatnam.

Please take notice that the above-named petitioner herein has filed the above M.O.P. against you and other respondents for claiming compensation and the matter stands posted to **25-04-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **25-04-2025** at **10:30 A.M**. in the above Court, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
P. BHAVANI,
Advocate
Visakhapatnam,
Cell: 9885225799.

IN THE HON'BLE COURT OF THE IV ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM
O.S. 386/2024

Between:
State Bank of India, RACPC-1,
SAR Wing, Visakhapatnam,
Rep. by its Manager ... Plaintiff
And:
Balivada Pravallika & another ...Defendants

SUMMONS

To,
D-1: Balivada Pravallika,
D/o. B. Surya Venkata Eswara Rao,
Hindu, aged 28 years, D.No.30-1-150,
Puthivari Street, South Jail Road,
Visakhapatnam-20.
Also at D.No.10-7-17/2,
LG Centre Down, Ramnagar,
Visakhapatnam-20
D-2: Sri Balivada Surya Venkata Eswara Rao,
S/o. Surya Venkata Eswara Rao,
Hindu, aged 55 years, Rest-do-

Please take notice that the above named plaintiff has instituted the above suit against both of you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **08-04-2025** for your appearance on that day **10:30 A.M**. you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence and the Hon'ble Court will further pass the necessary orders.

(By Order of the Hon'ble Court)
K. VEDAVATHI,
Advocate, Balaji Nagar,
Siripuram, Visakhapatnam.

సిపిఎం అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి

ఆరిలోవ బిఎన్ఆర్.నగర్‌లో మాట్లాడుతున్న ఆర్‌కెఎస్‌వి.కుమార్

ప్రజాశక్తి - యంత్రాంగం

ఆరిలోవ : ఈ నెల 2 నుంచి 6వ వరకు తమిళనాడులోని మధురైలో జరిగే సిపిఎం అఖిల భారత 24వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు కోరారు. ఈ మేరకు 10వ వార్డు పరిధి బిఎన్ఆర్.నగర్‌లో సోమవారం సిపిఎం పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ దేశంలో సంపూర్ణ స్వతంత్రం కావాలని మొట్టమొదట నినదించినది కమ్యూనిస్టులు మాత్రమే అన్నారు. భారతదేశంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరికీ తినడానికి తిండి, ఉండేందుకు నివాసం, పని, విద్య, వైద్యం అందాలంటే సోషలిస్టు సమాజం ద్వారా మాత్రమే సాధ్యపడుతుందన్నారు. కులం, మతం, ప్రాంతాల పేరుతో విభజించి పాలించే రోజులు పోవాలని, దోపిడీ రహిత సమాజం కోసం నిరంతరం పోరాడాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రయివేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. పిపిపి పేరుతో ప్రభుత్వ ఆస్తులను ప్రయివేటీకరణ చేయడం ఆపాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్కరణల పేరుతో స్మార్ట్ మీటర్లు, ట్రూఆఫ్, సర్దుబాటు ఛార్జీల పేరుతో విద్యుత్ భారాలు వేయడం ఆపాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ నెలలో జరగనున్న పోరాటంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.వెంకట్రావు, డి.నాగరాజు, ఎ.రమణ, జి.నాగరాజు, పి.మణి, కృష్ణవేణి, అన్నపూర్ణ, సీతాలక్ష్మి, చంద్రమౌళి, సూరిబాబు, సంగీతరావు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ : మధురవాడ మార్కెట్, పిహెచ్‌సి వద్ద సిపిఎం జెండాలను ఆవిష్కరించారు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉండి మృతిచెందిన సీతారాం ఏచూరి చిత్ర పటానికి సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, మధురవాడ ప్రాంత నాయకులు సియ్యాద్రి పైడితల్లి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి.అప్పలరాజు, పి.రాజశేఖర్, జి.కిరణ్, ఆర్.రవి, వి.గోవిందు, ఎ.ముసలినాయుడు, బి.భారతి, డి.కొండమ్మ, ఎల్.పద్మ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

తండ్రిని హత్యచేసిన కుమారునికి రిమాండ్

ప్రజాశక్తి - **ఆరిలోవ :** తండ్రిని హత్యచేసిన కుమారున్ని ఆరిలోవ పోలీసులు రిమాండ్‌కు పంపించారు. ఆరిలోవ సిఐ కథనం ప్రకారం... పి.అప్పారావు రైల్వేలో పనిచేసి రిటైర్ అయ్యారు. భార్య, కుమారుడుతో కలిసి ఆరిలోవ డ్రైవర్స్ కాలనీలో నివాసముంటున్నారు. కుమారుడు బాలయోగి (42) దురలవాట్లకు బానిసై ఏపని చేయకపోవడంతో తండ్రి అప్పారావు మందలించేవారు. శుక్రవారం అర్ధరాత్రి పూటుగా తాగి వచ్చిన కుమారుడు బాలయోగిని తండ్రి అప్పారావు మందలించే క్రమంలో చేయి చేసుకున్నాడు. దీనితో ఆగ్రహించిన కుమారుడు బాలయోగి బ్లేడుతో తండ్రిపై దాడికి దిగాడు. బ్లేడు ఛాతి భాగంలో లోతుగా తెగడంతో అప్పారావుకు తీవ్ర రక్త స్రావం అయ్యింది. స్థానికులు కెజిహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం అప్పారావు మృతి చెందినట్లు సిఐ మల్లేశ్వరరావు తెలిపారు. కేసు నమోదు చేసి బాలయోగిని అదుపులోకి తీసుకొని ఆదివారం రిమాండ్‌కు తరలించారు.

ఆటోల సీజ్‌ను వ్యతిరేకిస్తూ ధర్నా

ధర్నా చేస్తున్న ఆటో డ్రైవర్లు

ప్రజాశక్తి-మధురవాడ : ఓవర్‌లోడు పేరుతో ఆటోలను సీజ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ జివిఎంసి జోనల్- 2 కార్యాలయం అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యాన డ్రైవర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, పోలీసులు, ఆర్‌టిఓ వేధింపులు తట్టుకుని విశాఖ జిల్లాలో సుమారు 40 వేల మంది ఆటో రిక్షాలు నడుపుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. ఆటోకు కనీసం 8 మంది ప్రయాణికులను అనుమతి ఇవ్వాలని, ఇప్పటికే సీజ్ చేసిన ఆటోలను విడుదల చేయాలని, ఆటోలపై అధిక చలానా వసూళ్లు ఆపాలని డిమాండ్‌చేశారు. అనంతరం నార్త్ సబ్ డివిజన్ ట్రాఫిక్ విభాగం ఎసిపి వాసుదేవరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గారే చిన్నారావు, ఎం.రాము, కె.రాము, జి.బంగార్రాజు, బి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గీతం ప్రొఫెసర్‌కు ఉగాది పురస్కారం

ప్రజాశక్తి-మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ మాల్యాద్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ప్రతిష్టాత్మకమైన ఉగాది పురస్కారం అందుకున్నారు. ఉగాది సందర్భంగా అమరావతిలోని పురస్కార వేడుకలో డాక్టర్ మాల్యాదకు ముఖ్యమంత్రి చంద్రబాబు అందజేశారు. భారతీయ సాంస్కృతిక కళల్లో, ముఖ్యంగా కూచిపూడి నృత్య రంగంలో డాక్టర్ మాల్యాద అత్యుత్తమ కృషికి ఈ గుర్తింపు లభించింది. స్వతాహగా కూచిపూడి నృత్యకళాకారిణి ఐన డాక్టర్ మాల్యద శాస్త్రీయ నృత్య రీతులపై పరిశోధనలకు అన్నామలై విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్‌ను అందుకున్నారు, రేవా విశ్వవిద్యాలయం నుంచి భారతీయ సంస్కృతిపై ముఖ్యంగా పురాణాలు, దేవాలయ శిలాశాసనాలు, క్లాసికల్ గ్రంథాల ఆధారితంగా జరిపిన పరిశోధనలకు డాక్టరేట్ అందుకున్నారు. దాదాపు 15 కంటే ఎక్కువ ప్రచురణలను, 20 కంటే ఎక్కువ జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధనా పత్రాలను డాక్టర్ మాల్యద సమర్పించారు. డాక్టర్ మాల్యద రచించిన శాస్త్రీయ పరిశోధన పత్రాలు అనేక పీర్-రివ్యూ, యూజీసీ-కేర్ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. భారతీయ శాస్త్రీయ కళలపై విస్తృతమైన అధ్యయనం, సాహిత్యాన్ని వీటిలో వివరించారు. డాక్టర్ మాల్యాదకు గీతం అధికారులు అభినందనలు తెలిపారు.

చంద్రబాబు నుంచి అవార్డు అందుకుంటున్న మాల్యాద

ఆల్వార్ దాస్ క్యాంపస్ ప్రాంగణంలో...

చలివేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి- యంత్రాంగం

వేపగుంట : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చటానికి గోపాలపట్నంలోని ఆల్వార్ దాస్ క్యాంపస్ ప్రాంగణంలో చలివేంద్రాన్ని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుంకరి రాహుల్ ఆల్వార్ దాస్ ప్రారంభించినట్లు కళాశాల కో-ఆర్డినేటర్ జివిఎస్.భగవాన్ తెలిపారు. వేసవి కాలం మొత్తం ఈ శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. మజ్జిగ, తాగు నీరు అందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సేవలందించారు.

ఆనందపురం: ఆనందపురం మండలం పెద్దిపాలెం జాతీయ రహదారి పక్కన ఒఎన్‌జి ఫౌండేషన్ ఆధ్వర్యాన చలివేంద్రం ఏర్పాటుచేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రం ద్వారా 2500 మంది ప్రయాణికులకు మజ్జిగ అందించారు. ఈ కార్యక్రమంలో ఒఎన్‌జి ఫౌండర్ శివ దళాయి, ఫౌండేషన్ సభ్యులు అడ్డూరి సురేష్, రమేష్, ప్రేమ్ చంద్, భవాని పాల్గొన్నారు.

చీరల పంపిణీ

ప్రజాశక్తి - **ఆరిలోవ :** పెదగదిలి, అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కోల బంగారయ్య ఆధ్వర్యాన పారిశుధ్య కార్మికులకు, పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ధూళి రఘు, చల్లా రాజు, పాలేర్ల శ్యామ్, పెసల శ్రీనివాసరావు, బొట్టా రమణ, పిట్ట శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నారాయణకు వినతి

ప్రజాశక్తి-సీతమ్మధార : టౌన్ ప్లానింగ్ విభాగం సమస్యలపై రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను అమరావతిలోని సిఆర్‌డిఎ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అసోసియేషన్ ప్రతినిధులు కలుసుకొని వినతిపత్రం అందించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రతినిధులు కలుసుకుని టౌన్ ప్లానింగ్ విభాగం సమస్యలను మంత్రికి వివరించారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో ఖాళీగా ఉన్న టిపిబిఒ పోస్టులను అర్హులైన వార్డు ప్లానింగ్ సెక్రటరీల ద్వారా భర్తీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, టౌన్ ప్లానింగ్ మెరిట్ సర్వీస్ రూల్స్ సవరించి టిపిబిఒ పోస్టులు భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

గీతం ప్రచార చిత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో అందిస్తున్న కోర్సులు, గీతం లక్ష్యాలు, అధునాతన ప్రయోగశాలలు తదితర అంశాలతో రూపొందించిన ప్రచార చిత్రాన్ని గీతం ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు సోమవారం ఆవిష్కరించారు. విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేవిధంగా ప్రత్యేక విజన్‌తో గీతం ముందుకు వెళుతోందని ఆయన పేర్కొన్నారు. గీతంలో విద్యాభ్యాసం పూర్తి చేసుకుని ఐపిఎస్, ఐఎఎస్ వంటి ఉన్నత స్థానాలకు ఎదిగిన వారి వివరాలతో పాటు, సాధారణ కుటుంబం నుంచి వచ్చి గీతం ద్వారా అమెరికా వంటి దేశాలలో స్టార్టప్‌లను ఏర్పాటు చేసుకున్న వారి స్ఫూర్తి దాయకమైన వివరాలను ప్రచార చిత్రంలో చూపించడం ఎందరికో మార్గదర్శకం కాగలదన్నారు. గీతం విశేషాలను ప్రజలకు చేరువ చేయడానికి ఈ చిత్రం దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో గీతం అడ్మిషన్ల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పాఠశాలల విద్యార్థులలో స్ఫూర్తి నింపడానికి దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన పాఠశాలలో చిత్రాన్ని ప్రదర్శించనున్నారు.

ఘనంగా 'శ్రీబాసర' వార్షికోత్సవం

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్సీ శ్రీనివాసులునాయుడు

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక శ్రీ బాసర లీడ్స్ స్కూల్ వార్షికోత్సవం సోమవారం స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యా విధానంలో వస్తున్న మార్పులకనుగుణంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని కోరారు. పూర్వ ప్రాథమిక విద్య, ప్రాథమిక విద్యను పూర్తిచేసిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన వారికి పాఠశాల ఛైర్మన్ పూడి రమేష్‌తో కలిసి ఎమ్మెల్సీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ మజ్జి భాస్కరరావు, ప్రిన్సిపల్ రేఖ, జోనల్ ప్రిన్సిపల్ వివిడి.రమేష్, డిఫెన్స్ అకాడమీ ప్రిన్సిపల్ మహేశ్వరరెడ్డి, బాసర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్.సురేష్, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

నూకాలమ్మ ఉత్సవ ఆదాయం రూ.12.90 లక్షలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ ఉత్సవాలు ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించిన నేపథ్యంలో ఆలయ ఆవరణలో సోమవారం హుండీ లెక్కింపు జరిగింది. ఈ ఏడాది రూ.12,90,742 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ బొంగరాల మురళీమోహన్ తెలిపారు. ఇందులో టిక్కెట్ల ద్వారా రూ.6,91,730, హుండీల ద్వారా రూ.5,99,012 ఆదాయం వచ్చినట్లు వివరించారు. ఉత్సవాలను జయప్రదం చేసిన వారందరికీ దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ మంగిపూడి శ్రీధర్, ఆలయ ఈఓ బొంగరాల మురళీమోహన్ ధన్యవాదాలు తెలిపారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ పర్యవేక్షణలో హుండీ లెక్కించారు.

IN THE HONOURABLE COURT OF
THE PRINCIPAL CIVIL JUDGE
(JUNIOR DIVISION)
AT ANAKAPALLE
E.A.No.19/2025 E.P. 40 / 2023
in D.R. 650/2014

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Limited Anakapalle Branch, Rep. byt its Manager . . . Decree Holder
And:
M.Rajeswara Rao and 3 others . . . JDRs

NOTICE

JDR-1: Majji Rajeswara Rao, S/o. M.Kondala Rao, Aged 53 years, W/as. Hostel Welfare Officer, G.S.W.Boys Hostel, Chammachinta (V) Nathavaram (Mandal), Anakapalle Dist - 531115.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా వాది తనకు రావలసిన బాకీ రూ. 1,30,512/- (అక్షరంలా ఒక లక్ష ముప్పైవేల ఐదు వందల పన్నెండు రూపాయలు) గాను E.P. వేసినందున పై అమలు పిటిషన్‌లో మీకు ఏటువంటి ఆక్షేపణలు ఉన్నయెడల **తేదీ: 09-04-2025న ఉదయం 10-30 గంటలకు** పైన ఉదహరించిన కోర్టులో స్వయంగా గానీ, లేదా వకీలు ద్వారా గాని హాజరై తెలియపరుచుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

B.V.R.JOGA RAO
Advocate,
Anakapalle

కార్మికుల ఆరోగ్యాన్ని వ్యాపారంగా మార్చే కుట్ర

రంజాన్ తోఫాను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డి

రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి -గాజువాక : పేదరికంతో ఇబ్బందులు పడుతున్న ముస్లిములకు తోటి ముస్లిములు చేయూతనివ్వటం గొప్ప విషయమని మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని కోరారు. గాజువాక 66వ వార్డులో ముస్లిం నేత షేక్ మదీనావలి ఆధ్వర్యాన కీర్తిశేషులు షేక్ ఇస్మాయిల్ (కలాసి జానీ) పేరిట పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా నాగిరెడ్డి పాల్గొని 150 మంది పేద ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా అందజేశారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ, ఏటా రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఇలా సేవ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. సంపాదించిన దాంట్లో కొంత సమాజ సేవకు ఉపయోగించడం మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్ఎండి.గౌస్, పెదిరెడ్ల ఈశ్వరరావు, పేరం రామకృష్ణారెడ్డి, సఫీ, సాహిద్, మాదార్ వలి, సురేష్, వాయిజ్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కేడర్‌లో నిరుత్సాహం

ప్రజాశక్తి -గాజువాక : విశాఖలో పర్యటించిన మంత్రి నారా లోకేష్ గాజువాక జంక్షన్‌లో ఐదు నిమిషాలు కూడా కేటాయించకపోవడంతో పలు వార్డుల నుంచి వచ్చిన కేడర్ నిరుత్సాహానికి గురైంది. నగరం నుంచి అచ్యుతాపురం వెళుతుండగా లోకేష్‌కు పాత గాజువాక జంక్షన్లో నాయకులు, కార్యకర్తలు సోమవారం భారీ స్వాగతం పలికారు. లోకేష్ కారు ఫుట్‌పాత్ మీది నుంచే కార్యకర్తలకు, నాయకులకు అభివాదం తెలిపారు. వివిధ సమస్యలపై వినతి పత్రాలను లోకేష్‌కు ఇవ్వడానికి కార్యకర్తలు, నాయకులు ప్రయత్నించగా, వెనుకున్న పల్లా శ్రీనివాసరావుకు ఇవ్వాలని సైగ చేశారు. సాలువా కప్పడానికి ప్రయత్నించగా, సమయం లేదని బయలుదేరి వెళ్లిపోయారు. దీంతో పలువురు నిరుత్సాహానికి గురయ్యారు.

పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -గాజువాక : ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతగా నిలిచి నేపాల్‌లో పది రోజుల శిక్షణకు వెళ్లనున్న జివిఎంసి 65వ వార్డుకు చెందిన క్రీడాకారిణి భవ్యశ్రీకి కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయ్ కుమార్ రూ.13 వేల ఆర్థిక సాయం అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో సత్తా చాటి ఆంధ్రప్రదేశ్‌కు, ముఖ్యంగా గాజువాక ప్రాంతానికి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. వార్డులో ఇండోర్ స్టేడియం, ఈత కొలను త్వరలోనే అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. క్రీడలకు పేదరికం అడ్డుకారాదన్నారు. భవ్యశ్రీకి అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు డి.వి.జగదీష్, కర్రి కృష్ణ, శివంగి నాగేశ్వరరావు, శుక్ల కామేశ్వరరావు, వినోద్, శ్రీను, పద్మ, ఉమాశంకర్, చిట్టిబాబు, కెకె.మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

బొడ్డు కల్యాణరావు ప్యానెల్ విజయం

ప్రజాశక్తి-సీతమ్మధార : డాక్టర్ బిఆర్.అంబేద్కర్ మెమోరియల్ సొసైటీకి సోమవారం రామా టాకీస్ రోడ్డులోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన ఎన్నికల్లో బొడ్డు కల్యాణరావు, జెవి.ప్రభాకర్ ప్యానెల్ విజయం సాధించింది. రెండేళ్ల కాలపరిమితికి జరిగిన ఈ ఎన్నికల్లో మూడు ప్యానెళ్లు పోటీపడ్డాయి. సోమవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగింది. అనంతరం కౌంటింగ్ నిర్వహించారు. ఎలక్షన్ అధికారిగా పూర్వ కో-ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్ పి.రామారావు వ్యవహరించారు. 2324 మంది జీవితకాలపు సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. జెవి.ప్రభాకర్ ప్యానెల్‌కు సమీప ప్రత్యర్థి కొత్తపల్లి వెంకటరమణారావు ప్యానెల్‌పై 305 ఓట్ల ఆధిక్యం వచ్చాయి. జెవి.ప్రభాకర్ ప్యానెల్‌కు 1148, కొత్తపల్లి వెంకటరమణారావు ప్యానెల్‌కు 843, ఎం.రవి సిద్ధార్థ ప్యానెల్‌కు 333 ఓట్లు పోలయ్యాయి. సొసైటీ కార్యవర్గానికి నూతన అధ్యక్షునిగా బొడ్డు కల్యాణరావు, ప్రధాన కార్యదర్శిగా జెవి.ప్రభాకర్, కోశాధికారిగా గార సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా మద్ది అప్పలకొండ, అలమండ ప్రసాద్, సహాయ కార్యదర్శులుగా బి.గౌతమ్‌బాబు, పతివాడ రాంబాబు, మరో 8మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత రెండేళ్లుగా అంబేద్కర్ భవన్‌లో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, అది చూసే తమకు పట్టం కట్టిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాశక్తి-సీతమ్మధార : కార్మికుల ఆరోగ్యాన్ని వ్యాపారంగా మార్చే కుట్రను తాము అంగీకరించబోమని యునైటెడ్ పోర్టు అండ్ డాక్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ కె.సత్యన్నారాయణ స్పష్టంచేశారు. పోర్టు హాస్పిటల్‌ను ప్రయివేటీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ యునైటెడ్ పోర్టు అండ్ డాక్ వర్కర్స్ యూనియన్, విడిఎల్‌బి అండ్ డాక్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన పోర్టు హాస్పిటల్ వద్ద చేపట్టిన దీక్ష సోమవారమూ కొనసాగింది. ఈ దీక్షల్లో కార్మికులు, ఉద్యోగులు, పెన్షనర్లు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పబ్లిక్ ప్రయివేటు పార్టనర్‌షిప్ ద్వారా హాస్పిటల్‌ను ప్రయివేటు చేతికి అప్పగించే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండించారు. ఈ సందర్భంగా కె.సత్యనారాయణ మాట్లాడుతూ, పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణ వల్ల ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లు, కుటుంబ సభ్యులు తగినంత వైద్యం పొందలేరని తెలిపారు. ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్‌చేశారు. లేకుంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

దీక్షా శిబిరంలో నినదిస్తున్న పోర్టు కార్మికులు

పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణ వద్దంటూ నిరసన

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న పద్మనాభరాజు

ప్రజాశక్తి -మాధవధార : విశాఖ పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్‌ను ప్రయివేటుకు దారాదత్తం చేయొద్దని, పోర్టు సొంత నిధులతో అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ మాధవధార ఎన్జీజీవోస్ కాలనీ మసీదు వద్ద ప్లకార్డులతో నిరసన చేపట్టారు. యునైటెడ్ పోర్టు అండ్ డాక్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు వి.ఎస్.పద్మనాభరాజు, ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ మాట్లాడుతూ, విశాఖపట్నం పోర్టు యాజమాన్యం పిపిపి పద్ధతిలో టెండరింగ్‌కు ఆహ్వానించడం దుర్మార్గం అన్నారు. దీంతో పోర్టు ఉద్యోగులు, పెన్షనర్లకు, కార్మికులకు వైద్యం సక్రమంగా అందదన్నారు. కేంద్ర ప్రభుత్వం, పోర్టు యాజమాన్యం తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు కె.సుధాకర్‌రావు, రాజు, కెవిఎన్.గణేష్, శంకర్, మంగ్లీ, ఐద్వా నాయకులు కె.పార్వతి, ఎస్.గిరి, బి.పార్వతి తదితరులు పాల్గొన్నారు.

రీటెండర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కోరారు. పోర్టు యాజమాన్యం సొంత నిధులతోనే హాస్పిటల్‌ను అభివృద్ధి చేయాలని, నిపుణులైన డాక్టర్లు, సిబ్బందిని నియమించాలని, అధునాతన వైద్య పరికరాలను ఉంచాలని డిమాండ్‌చేశారు. ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఐక్యంగా ఉద్యమం చేస్తామన్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి ఉద్యోగుల నివాస ప్రాంతాల్లో నిరసనలు, ఈ నెల 9వ తేదీ ఉదయం 9 గంటలకు 'చలో ఎఒబి' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతమయ్యేందుకు కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిఎస్.కుమార్, జిసిహెచ్.నాయుడు, బి.జగన్, శంకర్, అమిరింద్ర, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రకారాగారాన్ని సందర్శించిన ప్రధాన న్యాయమూర్తి

ప్రజాశక్తి - ఆరిలోవ : విశాఖ కేంద్రకారాగారాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ సోమవారం సందర్శించారు. ముందుగా కారాగారంలోని న్యాయ సహాయ కేంద్రాన్ని పరిశీలించారు. ఖైదీలకు అందుతున్న ఉచిత న్యాయ సహాయం తదితరాలపై సమీక్షించారు. అనంతరం ఆయన ఖైదీలు ఉంటున్న అన్ని బ్యారక్‌లను పరిశీలించారు. ఖైదీలకు అందుతున్న సౌకర్యాలు, వారి కేసుల పూర్వాపరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కారాగార పర్యవేక్షణాధికారి ఎం.మహేష్‌బాబు, ఉప పర్యవేక్షణాధికారులు జవహర్‌బాబు, సాయిప్రవీణ్, జైలర్లు, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీనివాసరావు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖైదీలతో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అలపాటి గిరిధర్

ఉత్తరాంధ్ర యువత ఉపాధికి తపన

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి కల్పించడానికి పవన్ కల్యాణ్ తపన పడుతున్నారని, త్వరలోనే భారీ పెట్టుబడులు వస్తాయని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. సీతంపేటలోని జనసేన పార్టీ కార్యాలయానికి విచ్చేసిన నాదెండ్ల మనోహర్‌కు జనసేన పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా జనసేనలోని అన్ని విభాగాలు, కేడర్ నాయకులతో మాట్లాడి సమస్యలనడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మనోహర్ మాట్లాడుతూ, దీపం-2 పథకం ద్వారా ఇప్పటి వరకు 99 లక్షలమందికి ఉచిత గ్యాస్ సిలిండర్ అందించామని చెప్పారు. ఎప్పటినుంచో అభివృద్ధికి నోచుకోని గిరిజన గ్రామాల్లో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పర్యటించి, ఆయా గ్రామాల్లో రోడ్లు వేయడం ద్వారా మార్పు తీసుకొచ్చారని తెలిపారు.

జీమ కళాకారులకు టీ షర్టుల పంపిణీ

కళాకారులకు టీ షర్టులు పంపిణీ చేస్తున్న మజ్జి సోమేష్ తదితరులు

ప్రజాశక్తి -ములగాడ : టిడిపి 61 వార్డు అధ్యక్షుడు మజ్జి సోమేష్, రాంబాబు సహకారంతో అప్పారావు సౌజన్యంతో ఉగాది సందర్భంగా జీమ (గాజువాక మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్) కార్యాలయంలో కళాకారులకు టీ షర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మజ్జి సోమేష్ మాట్లాడుతూ, కళాకారులు కళను పెంపొందించుకునే విధంగా గాజువాక మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ దోహదపడుతుందన్నారు. కళాకారులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీమ అధ్యక్షులు నూనెల పైడిరాజు, వైస్ ప్రెసిడెంట్ బాలా కుమార్, సహాయ కార్యదర్శి శరత్ కుమార్, కోశాధికారి ఊకోటి నాని, జ్యోతి కుమారి, డైరెక్టర్ అప్పారావు, మురళి, తిలక్, చిరంజీవి, బాలువర్మ తదితరులు పాల్గొన్నారు.

2న ఆదర్శ్‌లో జాబ్ మేళా

ప్రజాశక్తి-పెందుర్తి : పెందుర్తిలోని ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 2వ తేదీన హాని గ్రూప్ కంపెనీలో ఉద్యోగం కోసం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎన్ఇ ప్రోరా తెలిపారు. 2వ తేదీ ఉదయం 9:30 గంటలకు మేళా ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. హాని గ్రూప్ కంపెనీలో బిజినెస్ డెవలప్‌మెంట్, రిలేషన్‌షిప్ మేనేజర్ ఉద్యోగాలు కోసం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సంవత్సరానికి జీతం రూ.2 లక్షల నుంచి రూ.3.5 లక్షల వరకు ఉంటుందని వివరించారు. ఈ ఉద్యోగాల కోసం 2022 నుంచి 2025 వరకు డిగ్రీ పూర్తిచేసిన, డిగ్రీ చివరి సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు, నిరుద్యోగులు, ఇతర కళాశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. రెండు పాస్‌పోర్ట్ ఫొటోలు, ఎస్ఎస్‌సి సర్టిఫికెట్, డిగ్రీ సర్టిఫికెట్ లేదా 5వ సెమిస్టర్ మార్క్స్ లిస్ట్ తీసుకుని ఆదర్శ్ కళాశాల డీజీ సెమినార్ హాల్‌కు హాజరు కావాలని కళాశాల సెక్రటరీ టి.థియోఫిలాస్ వివరించారు. ఈ అవకాశాన్ని యువత వినియోగించుకోవాలని కోరారు.

ఘనంగా భావనారుషి భద్రావతి పూజా మహోత్సవం

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 11వ వార్డు పరిధి ఆరిలోవ ఒకటో సెక్టార్ గాంధీనగర్‌లో భక్త మార్కండేయ పద్మశాలి యువజన సేవా సంఘం సంఘం ప్రతినిధి కాకి గంగరాజు, సభ్యుల ఆధ్వర్యాన భావనారుషి భద్రావతి పూజా మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆరిలోవ, పరిసర ప్రాంతాల నుంచి సుమారు వెయ్యి మంది పద్మశాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పద్మశాలి సామాజిక పెద్దలు కేటరింగ్ రాజు, పప్పు రాజారావు, కులపాక సన్యాసిరావు, సూరిశెట్టి సూరిబాబు, కరణం వెంకటేశ్వరరావు, తెడ్లపు వెంకటేశ్వరరావు, బురిడి కల్యాణి, వానపల్లి గాయత్రి, కొప్పల రమేష్, కొప్పల రాంకుమార్, అయ్యంకల శ్రీనివాస్, వానపల్లి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పూజా మహోత్సవంలో పాల్గొన్న సంఘం సభ్యులు

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను

రెగ్యులర్ చేయాలి

రేపు సిఐటియు ఆధ్వర్యాన ర్యాలీ, బహిరంగ సభ

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నేతలు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి పారిశుధ్యం, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, యుజిడి, మలేరియా, వెటర్నరీ, ఎంఎస్ఎఫ్, క్లాప్, ఆటో డ్రైవర్స్, లోడర్స్ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) అధ్యక్షుడు టి.నూకరాజు, ప్రధాన కార్యదర్శి ఉరుకూటి రాజు డిమాండ్ చేశారు. సోమవారం జగదాంబ జోన్ పరిధిలోని పారిశుధ్య విభాగం కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతూ, కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. డిమాండ్ల సాధనకు ఈనెల 2న డిఆర్ఎం కార్యాలయం వద్ద నుంచి జివిఎంసి వరకు భారీ ర్యాలీ, అనంతరం బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి, తగు చర్యలు చేపట్టకుంటే ఆందోళన ఉధృత చేస్తామని హెచ్చరించారు. ర్యాలీ, బహిరంగసభల్లో కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ గౌరవాధ్యక్షులు పి.వెంకట రెడ్డి,జోన్,సెక్షన్ బాధ్యులు ఎంవి. ప్రసాద్, గొలగాని అప్పా రావు, జె.ఆర్.నాయుడు, ఒమ్మి అప్పారావు, ఆర్. లక్ష్మణ రావు, గంటా శ్రీరామ్, ఇ.ఆదినారాయణ, వెంకటరావు, శేషు, రాజశేఖర్, శ్రావణ్‌కుమార్, అనిల్, సురేష్ పాల్గొన్నారు.

మంచినీటి బోర్లు ఏర్పాటు

బోర్లు ప్రారంభిస్తున్న ఎంపిపి, విశాఖ డెయిరీ డైరెక్టర్

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : మండలంలోని పంగిడి, చిన్నయ్యపాలెం గ్రామాల్లో మండల పరిషత్ నిధులతో ఏర్పాటు చేస్తున్న తాగునీటి బోర్లను సోమవారం విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల.సత్యనారాయణ, బుచ్చయ్యపేట ఎంపిపి దకవరపు నాగేశ్వరిదేవి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోకవాడ కోటేశ్వరరావు, వియ్యపు అప్పారావు, మాజీ సర్పంచులు దొంకిన అప్పలనాయుడు, తమరాన దాసు, కోట సత్యనారాయణ, టిడిపి వడ్డాది టౌన్ అధ్యక్షులు దొండా నరేష్ పాల్గొన్నారు.

వరి కుప్పలు దగ్ధం

ప్రజాశక్తి-వడ్డాది : నూర్పుడి మిషన్‌లో మంటలు చెలరేగి వరి కుప్ప, గడ్డివామి ధాన్యం బస్తాలు కాలి బూడిద అయిన సంఘటన బుచ్చయ్యపేట మండలం బుదిరెడ్డిపాలెంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే, గ్రామానికి చెందిన మోటూరు వారి పాకల వద్ద నలబోయిన ఈశ్వరరావు అనే రైతు నూర్పిడి యంత్రంతో వరిచేను నూర్పిస్తున్న సమయంలో నూర్పిడి మిషన్‌లో నిప్పులు.రాలి, పెద్దగా మంటలు చెలరేగడంతో, వాటిని ఆర్పే ప్రయత్నం చేసినా సాధ్యం కాకపోవడంతో ట్రాక్టర్ మీద ఉన్న గడ్డి, ధాన్యపు కుప్పకాలి పోయాయి ఈ ఘటనలో ట్రాక్టర్ యజమాని ధర్మశెట్టి నాగేశ్వరరావుకు రూ.50వేలు, రైతు నల్లబోయిన ఈశ్వరరావుకు 40 బస్తాల ధాన్యం, రూ.50వేలువిలువైన గడ్డి దగ్ధమైందని వాపోతున్నారు. బాధితులను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరుతున్నారు.

ఎఎంసి విద్యార్థికి స్కేటింగ్‌లో రజతం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: తైవాన్‌లో జరిగిన ఇంటర్నేషనల్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలో ఆంధ్ర మెడికల్ కాలేజీ మూడో సంవత్సరం విద్యార్థి విశాల్ ఆనంద్ ముత్యాలు రజత పతకం సాధించాడు .ఈ పోటీల్లో భారతదేశంతోపాటు జపాన్, తైవాన్, కొరియా, ఇటలీ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లాండ్ మొదలగు 9 దేశాల క్రీడాకారులు పాల్గొనగా, భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన విశాల్ ఆనంద్‌కు సత్తా చాటి రజత పతకాన్ని కైవసం చేసుకోవడంపై ఆంధ్ర మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు. ముత్యాలుకు కోచింగ్ ఇచ్చిన ఇండియన్ కోచ్ సత్యం, చిట్టిబాబు సంతోషం వ్యక్తపరిచారు. విశాల్ ఆనంద్ ముత్యాలుకు రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ, విశాఖ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్, ఎపి రోలర్ స్కేటింగ్ అసోసియేషన్లు అభినందనలు తెలిపాయి. విశాల్ ఆనంద్ మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

స్కేటింగ్‌లో రజత పతకాన్ని సాధించిన విశాల్ ఆనంద్

ఎఐవైఎఫ్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- అనకాపల్లి: దేశంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, బాలేపల్లి వెంకటరమణ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఎఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభల లోగో ఆవిష్కరించారు. . ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో చదువుకు తగ్గ ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగిత రేటు పెరగడంపై యువత ఆందోళన చెందుతోందన్నారు. అయితే పాలకులు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. తిరుపతిలో వచ్చేనెల 15 నుంచి 18 వరకు నిర్వహించే ఎఐవైఎఫ్ జాతీయ మహాసభల్లో యువత సమస్యలపై చర్చించి, కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ నాయకుడు రాజాన దొరబాబు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వియ్యపురాజు, అధ్యక్షులు వేమల కన్నబాబు, జిల్లా ఉపాధ్యక్షులు డొక్కరి హరీష్, జిల్లా నాయకులు బొండు బబ్బి, జిల్లా నాయకులు పెంటకోట, సంతోష్, విత్తనాల పోతురాజు, బి సాయి పాల్గొన్నారు.

లోకేష్‌కుసమస్య వివరిస్తున్న బివి.రామ్

శారదా పీఠం ఆక్రమణల తొలగింపులో ఉదాసీనత

- అధికారుల వైఖరిపై మంత్రులకు తెలుగు శక్తి అధ్యక్షుడు బివి.రామ్ ఫిర్యాదు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: శారదాపీఠం ఆక్రమణ తొలగింపులో అధికారుల ఉదాశీన వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని తెలుగు శక్తి అధ్యక్షుడు బివి రామ్ ఆరోపించారు. సోమవారం టిడిపి కార్యాలయంలో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, జనసేన కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌లను విడివిడిగా కలుసుకొని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బివి.రామ్ మాట్లాడుతూ, నేటికీ చాలామంది ప్రభుత్వ అధికారులు వైఎస్ జగన్ భజన చేస్తున్నారని, అందుకు నిదర్శనమే శారదాపీఠం ఆక్రమణల తొలగింపుల్లో నిర్లక్ష్యమని మంత్రులకు వివరించారు. అధికారుల వైఖరి కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేవిగా ఉన్నాయన్నారు. శారదా పీఠం భూఆక్రమణ వాస్తవమని గుర్తించి, నోటీసిచ్చిన అధి కారులు, సమాధానం ఇచ్చేందుకు మూడు వారాల గడువు కావాలని శారదాపీఠం కోరిన వెంటనే పెందుర్తి తహసీల్దార్ అంగీకరించడం సబబు కాదన్నారు. తక్షణం ఈ వ్యవహారంపైజోక్యం చేసుకొని, శారదా పీఠం ఆక్రమణలు తొలగించాలని కోరారు.

టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణీ

కార్డులను పంపిణీ చేస్తున్న రవికుమార్

ప్రజాశక్తి - యలమంచిలి : మున్సిపాలిటీ పరిధిలోని 19 వార్డు ఎర్రవరం ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులను పంపిణీ చేశామని ఆ పార్టీ మీడియా కోఆర్డినేటర్ కరణం రవికుమార్ తెలిపారు. గ్రామంలో మునుపెన్నడూ లేని విధంగా 500 మందికి పైగా సభ్యత్వాలు స్వీకరించారని తెలిపారు. సభ్యత్వం పొందిన వారందరికీ బీమా సౌకర్యం వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌ఛార్జి సేనాపతి తులసీరామ్, సేనాపతి రాజారమేష్, శ్రీనివాసరావు, కోసూరు రవికుమార్ పాల్గొన్నారు.

గొంతెండిపోతున్నా.. పట్టించుకోరా?

- వాలాబు శివారు గిరిజన గ్రామాల్లో దాహం కేకలు
- ఖాళీ బిందెలతో కుళాయిల వద్ద మహిళల వినూత్న నిరసన

ప్రజాశక్తి- దేవరాపల్లి: మండలంలోని వాలాబు గిరిజన పంచాయతీ శివారు కొత్తూరు, కెటిపాలెం గ్రామాల్లో నెల రోజులుగా తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సోమవారం స్థానిక గిరిజన మహిళలు కుళాయిల వద్ద ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, రెండు గ్రామాల్లో సుమారు 20 కుటుంబాల గిరిజనులు జీవనం సాగిస్తున్నారని, అయితే, రెండు గ్రామాల కుళాయిలకు తాగునీటిని సరఫరా చేసే పైపులైను నుంచి నీరు రాక పోవడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో వేరొకరి పామాయిల్ తోటలో బోరు నీరు వదిలినప్పుడు అక్కడ నుంచి తెచ్చుకుంటున్నామని వాపోతున్నారు.పామాయిల్ తోట రైతు నీరు వదలకపోతే, ఆరోజుకు ఇబ్బందులు పడక తప్పడం లేదని ఆవేదన చెందుతున్నారు. వేసవి కావడంతో నీటి అవసరాలు పెరిగాయని, అయితే నెలరోజులుగా నీరు మాత్రం అందక నానా అవస్థలు పడుతూ, సంబంధిత అధికారులకు, సిబ్బంది మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి తాగునీటి సౌకర్యం కల్పించాలని వేడుకుంటున్నారు.

నీరివ్వని కుళాయి వద్ద ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న గిరిజన మహిళలు

నేత్రపర్వంగా భావనారుషి కల్యాణం

ప్రజాశక్తి- మునగపాక: మండలంలోని తోటాడ గ్రామంలో పురాతన శైవక్షేత్రం భావనారుషి, కాశీ విశ్వేశ్వర ఆలయంలో భద్రావతి సమేత భావనారుషి కల్యాణం నేత్రపర్వంగా జరిగింది. ముందుగా ఉత్సవ మూర్తులను ఊరేగించి అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన మండపంపై ఉత్సవ విగ్రహాలను ఉంచి అర్చకులు రాంప్రసాద్‌శర్మ పర్యవేక్షణలో కల్యాణ తంతు జరిపించారు. కల్యాణం జరిపించారు. తోటాడ, నారాయుడుపాలెం, గవర్ల అనకపల్లి, సిరసపల్లి గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణోత్సవాన్ని తిలకించారు. ధర్మకర్తలు దొడ్డి సూర్యనారాయణ, త్రినాథ్, సన్యాసిరావు, సత్యనారాయణ, తాతబ్బాయి పాల్గొన్నారు.

చెరుకు రైతుల అగచాట్లు

- కాటాల నుంచి చెరుకు తరలించే కాంట్రాక్టరు పరారీ
- రైతులే నేరుగా ఫ్యాక్టరీకి తరలించాల్సిన దుస్థితి
- సుగర్స్ నిర్వాకంతో నానాటికీ సాగుపై రైతుల నిరాసక్తి

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : చెరుకు పంట సాగు చేసిన రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. అధిక పెట్టుబడులు పెట్టి చెరుకు సాగు చేస్తే.., ప్రభుత్వం సరైన మద్దతు ధర ప్రకటించకపోవడంతో ఒక వైపు రైతులు విలవిలలాడుతుండగా, మరో వైపు గోవాడ సుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఈ ఏడాది చుక్కలు చూపించింది. క్రషింగ్ ప్రారంభించిన కొద్ది రోజుల్లోనే ఫ్యాక్టరీ మరమ్మతులకు గురి కావడంతో ఫ్యాక్టరీకి తరలించడానికి సిద్ధం చేసిన చెరుకు వారం, పది రోజుల పాటు పొలాల్లోనూ, చెరుకు కాటాల వద్ద ఉంచేయడంతో అది ఎండిపోయిన పరిస్థితి నెలకొంది. దీంతో దిగుబడి తగ్గిపోవడంతో రైతుల తీవ్రంగా నష్టపోయారు.

అనంతరం చెరకు రవాణా గాడిన పడింది అనుకుంటున్న సమయంలో కాటాల నుండి చెరుకును ఫ్యాక్టరీకి తరలించే కాంట్రాక్టరు పరారీ కావడంతో చెరుకు రైతుల కష్టాలు మరింత పెరిగాయి. సదరు కాంట్రాక్టరుకు ఫ్యాక్టరీ యాజమాన్యం లోడింగ్ రవాణా చార్జీలకు సంబంధించి నగదును చెల్లించడంతో లారీలను సైతం తీసుకొని వెళ్లిపోయాడు. దీంతో కాటాల నుండి చెరుకు రవాణా నిలిచిపోయింది. మరో వైపు కాటాల వద్ద చెరుకును లారీలకు లోడింగ్ చేసిన కూలీలకు కూలి డబ్బులు సదరు కాంట్రాక్టరు చెల్లించలేదు. లక్షల రూపాయలు వరకు తమ కూలి డబ్బులు ఇవ్వకపోవడంతో కూలీలందరూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేశారు.

కాటాల వద్ద నుండి చెరుకు రవాణా చేసే పరిస్థితి లేక పొలం నుంచి తెచ్చిన చెరుకు ఎండిపోతుండడంతో ఏమి చేయాలో తెలియని రైతులు అద్దెకు ట్రాక్టర్లు పెట్టుకొని వారే నేరుగా గోవాడ చక్కెర కర్మాగారానికి తరలిస్తున్నారు. కాటాలకు చెరుకు సరఫరా చేస్తే రైతులకు తక్కువ ఖర్చులు అయ్యేవి. కాని ఇప్పుడు పొలం నుండి కాటాకు, అక్కడ నుండి గోవాడ సుగర్ ఫ్యాక్టరీకి తరలించాల్సి రావడంతో రైతులకు తలకుమించిన భారంగా మారింది.

ఇటువంటి పరిస్థితుల్లో చెరుకు సాగు అంటేనే భయపడే పరిస్థితి రైతుల్లో నెలకొంది. మండలం లోని పలు గ్రామాల్లో వేలాది ఎకరాల్లో చెరుకు సాగును విడిచిపెట్టి సరుగుడు తోటలను వేసుకున్నారు. ఈ ఏడాది మండలం లోని పలు గ్రామాల్లో రైతులు చెరుకు సాగుపై ఏమాత్రం ఆసక్తి చూపటం లేదు. ఒకవైపు ధర లేకపోవడంతో పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడం, మరో వైపు ఫ్యాక్టరీ తరచూ మరమ్మతులకు గురి కావడంతో అనేక ఇబ్బందులకు గురి కావడం, దిగుబడి తగ్గిపోవడం, కూలీలు, పెట్టుబడుల ఖర్చు ఎక్కువ కావడం వంటి కారణాలతో చెరుకు సాగుపై రైతులు ఆసక్తి చూపడంలేదు.

గోవాడ సుగర్ ఫ్యాక్టరీకి ట్రాక్టర్‌లో చెరకు తరలిస్తున్న రైతు

గతంలో గోవాడ సుగర్ ఫ్యాక్టరీకి బుచ్చయ్యపేట కాటా నుండి 20వేలు టన్నుల వరకు చెరుకు సరఫరా అయ్యే పరిస్థితి నుండి ఈ ఏడాది 10వేలు టన్నులకు పడిపోయింది. 20, 25 ఏళ్లగా ప్రభుత్వాలు సహకార చక్కర కర్మాగారాలను కావాలనే నిర్వీర్యం చేయడం, సరైన ప్రోత్సాహకాలు ఇవ్వకపోవడం, ఫ్యాక్టరీ ఆధునికీకరణకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, అనుబంధ యూనిట్లపై దృష్టి పెట్టకపోవడం, ఫ్యాక్టరీలో పంచదార నిల్వలు పేరుకుపోవడం, అధికారుల అసమర్థత, పాలకవర్గాల అవినీతి, ఫ్యాక్టరీ మనుగడ పట్ల ప్రజాప్రతినిధులకు చిత్తశుద్ధి లేకపోవడం వంటి కారణాల వల్ల లాభాల్లో ఉండే ఫ్యాక్టరీ నష్టాల్లోకి నెట్టబడింది. ఒకప్పుడు గోవాడ ఫ్యాక్టరీలో షేరుధనం (సభ్యత్వం) ఉంటే లక్ష రూపాయలు చేతిలో ఉన్నట్టుగా రైతులు భావించేవారు. కాని నేడు ఫ్యాక్టరీ పరిస్థితి ఎలా ఉంటుందోనని సభ్య రైతులు ఆందోళన చెందుతున్నారు.

జనసేనలోకి జుత్తాడ సర్పంచ్

జుత్తాడ సర్పంచ్ ప్రసాద్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల

ప్రజాశక్తి-చోడవరం రూరల్: చోడవరం మండలం జుత్తాడ గ్రామ సర్పంచ్ దొడ్డి ప్రసాద్ సోమవారం జనసేనలో చేరారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పివిఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో, పార్టీ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సమక్షంలో పార్టీలో చేరారు ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ వైసిపి మద్దతుదారునిగా సర్పంచ్‌గా గెలుపొందినా, ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేక పోయానని, జనసేన విధానాలకు ఆకర్షితుడినై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

జుత్తాడ గ్రామ సర్పంచ్ ప్రసాద్‌తో పాటు నాయకులు కర్రి రామకృష్ణ, దొడ్డి రామారావు, బొడ్డేడ నాయుడు, దొడ్డి జాశ్వంత్ జనసేనలో చేరారు. కార్యక్రమంలో అల్లం రామప్పరావు, చప్పగడ్డ శ్రీను, తెలుగుచర్ల మహేష్, నర్వ సరోజ, పోతల అప్పారావు,పీలా మహేష్ ,ఆడారి మాలి నాయిడు, అడ్డూరి శ్రీను , పోలేపల్లి శీను, డోకల మోహన్ పాల్గొన్నారు.

చిరస్మరణీయులు 'కోడుగంటి'

గోవిందరావుకు నివాళులర్పిస్తున్న నేతలు

ప్రజాశక్తి-అనకాపల్లి : నీతి నిజాయితీ విలువలతో కూడిన రాజకీయం కోడుగంటి గోవిందరావు సొంతమని సిపిఐ అనకాపల్లి జోనల్ కార్యదర్శి వై.ఎన్. భద్రం కొనియాడారు. గోవిందరావు 102వ జయంతి సందర్భంగా నెహ్రూ చౌక్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. స్వాతంత్ర సమరయోధులుగా, కమ్యూనిస్టు పార్టీ పోరాటయోధునిగా,రైతాంగ సమస్యల పరిష్కారం కోసం, కార్మికుల హక్కుల కోసం, నిరంతరం పోరు సాగించారన్నారు. పోలవరం ప్రాజెక్టు సాధన కోసం కడదాకా పోరాడారన్నారు. విశాఖఉక్కు ఫ్యాక్టరీ సాధనకు ఎమ్మెల్యే పదవిని తృణప్రాయంగా రాజీనామా చేశారన్నారు. నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా నిస్వార్ధంగా, నిరాడంబరంగా, నీటి నిజాయితీ, విలువలతో రాజకీయ జీవితాన్ని గడిపిన కోడుగంటి చిరస్మరణీయమని, నేటి యువత ఆయన బాటలో నడవడమే నిజమైన నివాళి అన్నారు. సిపిఐ మాజీ కౌన్సిలర్ తాకాసి వెంకటేశ్వరరావు, శ్రీరామదాసు అబ్బులు, నాయుడు మల్లికార్జున్ రావు, కె.వి రమణ, షణ్ముఖ సాయి పాల్గొన్నారు.

నాగేశ్వరరావుకు అభినందన

ప్రజాశక్తి- కె.కోటపాడు: జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కె.కోటపాడు గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపి నాగేశ్వరరావు తెలిపారు గోపి నాగేశ్వరరావు కె.కోటపాడు గ్రామ కమిటీ అధ్యక్షునిగా, సూరిశెట్టి ఉమామహేశ్వరరావును ఉపాధ్యక్షుడిగాజనసేన మాడుగుల నియోజకవర్గ సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణ ప్రకటించగా, కూటమి నాయకులు వారిని అభినందించారు. సోమవారం స్థానిక జనసేన కార్యాలయంలో అభినందన సభలో నాగేశ్వరరావు మాట్లాడుతూ సర్పంచ్ ఎర్రంశెట్టి భవాని, మాజీ సర్పంచ్ డోకల లక్ష్మీనరసింహ మూర్తి, కూటమి నాయకులను సమన్వయం చేసుకుంటూ పార్టీని అభివృద్ధిపథంలో తీసుకెళ్తానన్నారు. అంతకుముందు జ. కార్యక్రమంలో రెడ్డి అప్పారావు, సహదేవుడు, రాజేష్, బాల గణేష్, రాకేష్, శివాజీ పాల్గొన్నారు.

ఆర్ఇసిఎస్ అవినీతిపై
ఉన్నతస్థాయి అధికారితో దర్యాప్తు చేయించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆర్ఇసిఎస్‌లో జరిగిన అవినీతిపై ఉన్నతస్థాయి అధికారితో దర్యాప్తు చేయించి బాధ్యులను చట్టప్రకారం శిక్షించాలని తుమ్మపాల ఎంపిటిసి చదరం నాగేశ్వరరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆర్ఇసిఎస్‌లో జరిగిన అవినీతిపై ప్రభుత్వం సెక్షన్ 51 ప్రకారం విచారణకు ఆదేశించిందన్నారు. గతంలో ఇచ్చిన ఫిర్యాదులే కాకుండా, కొత్తగా ఎవరైనా ఫిర్యాదు ఇస్తే స్వీకరించి అన్నిటిపైనా లోతైన విచారణ చేయాలని ఆర్ఇసిఎస్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు కోరుకుంటున్నారన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం విచారణ అధికారిగా నియమించబడ్డ అసిస్టెంట్ రిజిస్ట్రార్ సబ్ డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ పివిఎస్ శాస్త్రి కంటే ఆర్ఇసిఎస్‌లో ప్రస్తుతం ఉన్న అధికారులు పైస్థాయి అధికారులు కావడం, అంతేకాక దర్యాప్తు అధికారి శాస్త్రి పదవీకాలం మరో మూడునాలుగు నెలలు మాత్రమే ఉండడంతో దర్యాప్తు ఏ విధంగా చేయగలుగుతారనే అనుమానాలు ఉన్నాయన్నారు. సంవత్సరానికి రూ.100 కోట్లు పైనే టర్నోవర్ ఉన్న ఈ సంస్థ ఆడిటింగ్ రిపోర్ట్స్ ను కూడా గోప్యంగా పెట్టి జరిగిన అవినీతిని బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విచారణ అధికారిగా ఉన్నతస్థాయి అధికారిని నియమించి పారదర్శకంగా విచారణ జరిపించాలన్నారు. సంస్థలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీసి బాధ్యులను చట్టప్రకారం శిక్షించి సంస్థకు పునర్వైభవనం తీసుకురావాలని సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లను కోరారు.

ఆలనా పాలనా లేని జెడ్‌పి అతిథి గృహం

జిల్లా పరిషత్ అతిథి గృహం

ప్రజాశక్తి -పద్మనాభం : మండల కేంద్రమైన పద్మనాభం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ అతిథి గృహం ఆలనాపాలనా లేకుండా ఉంది. లక్షలు ఖర్చు చేసి నిర్మించిన అతిథి గృహం భవనం ప్రస్తుతం శిథిలావస్థలో ఉంది. 2006లో ఇందిరమ్మ ఆదర్శ గ్రామపంచాయతీగా పద్మనాభం పంచాయతీని ఎంపిక చేశారు. అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్న కర్రి సీతారాం జిల్లా పరిషత్ అతిథి గృహం నిర్మాణానికి రూ.60 లక్షలు మంజూరు చేశారు. 2006 డిసెంబర్ 24న నిర్మాణం ప్రారంభించారు. ఆ భవనం శిథిలావస్థకు చేరడంతో 2018లో గంటా శ్రీనివాసరావు మంత్రిగా ఉన్నప్పుడు 13వ ఆర్థిక సంఘం నిధులు రూ.42 లక్షలతో మరమ్మత్తులు చేశారు. మరలా అదే భవనం శిథిలావస్థకు చేరింది. రూ.లక్షల ప్రజాధనం వృథా అవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. భవనం మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

'మిడతాడ' కుటుంబసభ్యులకు పరామర్శ

పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సోదరుడు పంచకర్ల వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి. సబ్బవరం : మండలంలోని అంతకాపల్లి గ్రామానికి చెందిన టిడిపి మండల అధ్యక్షులు మిడతాడ మహాలక్ష్మినాయుడు సోదరులు మిడతాడ అప్పలనాయుడు (బుర్రకథ అప్పలనాయుడు) ఈనెల 30న ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరులు పంచకర్ల వెంకటేశ్వరరావు ఆయన స్వగ్రామానికి సోమవారం వెళ్లి మృతి చెందిన అప్పలనాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో కూటమి నాయకులు బలిరెడ్డి అప్పారావు, ఇందల వెంకటరమణ, కర్రి కనకరాజు, మామిడి శంకరరావు, బంతికోళ్ల పద్మ ,కంచిపాటి రాంబాబు, టి. శేఖర్, జెట్టి ప్రసాద్, అంతకపల్లి కూటమి నాయకులు రొంగలి దేముడు బాబు, పల్లా రమణ, సబ్బవరపు రమణ, సబ్బవరపు నరసింహమూర్తి, కిల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

బకాయి చెల్లించాలని ధర్నా

ప్రజాశక్తి-రాజవొమ్మంగి: బకాయిలు తక్షణమే చెల్లించాలంటూ సోమవారం రాజవొమ్మంగిలో పెన్షనర్లు ధర్నా నిర్వహించారు. అనంతరం స్థానిక పెన్షనర్ల కార్యాలయంలో పెన్షనర్స్ అధ్యక్షుడు కృష్ణ వర్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశంలో పెన్షనర్స్ సమస్యలపై చర్చించారు. ఈసందర్భంగా బకాయిలు వెంటనే చెల్లించా లని, పెండింగ్ డిఆర్‌లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానించారు.

అసంపూర్తిగా సబ్‌ట్రెజరీ భవనం

ప్రజాశక్తి -కోటవురట్ల: మండల కేంద్రంలో నిర్మిస్తున్న సబ్ ట్రెజరీ కార్యాలయం అసంపూర్తిగా నిలిచిపోయింది. గత ఏడాది మే నెలలో ప్రారంభించిన ఈ భవనాన్ని దాదాపుగా రెండు స్లాబ్‌లు పూర్తి చేశారు. బిల్లులు చెల్లింపులు కాకపోవడంతో గడచిన మూడు నెలలుగా పనులు ఆగిపోయినట్లు సంబంధిత అధికారులు తెలియజేశారు. ఈ భవనానికి ఫినిషింగ్ వర్కులు, ఫ్లోరింగ్, వైరింగ్, ప్లంబింగ్ పనులు చేపట్టాల్సి ఉంది, ప్రస్తుతం సబ్ ట్రెజరీ కార్యాలయం అద్దె కొంపలో కొనసాగుతుంది. ప్రస్తుతం అద్దెకు ఉంటున్న కార్యాలయం చాలీచాలని భవనంలో ఉండడంతో సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు.

ఈ విషయమై సంబంధిత శాఖ అధికారులను వివరణ కోరగా బిల్లులు నేటికీ చెల్లింపు కాకపోవడంతో పనులు నిలిచిపోయినట్లు వెల్లడించారు. అధికారులు ఇప్పటికైనా నిర్మాణ పనులు ముందుకు సాగే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

అసంపూర్తిగా నిలిచిన భవనం

దాతల సహకారంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు

ప్రజాశక్తి- మాడుగుల : మండలంలోని ఎం.కోడూరు గ్రామంలో మోదమాంబ అమ్మవారికి అదే గ్రామానికి చెందిన కీర్తిశేషులు ముమ్మిన సత్యారావు, మమత లక్ష్మి జ్ఞాపకార్థం కుమార్తె, అల్లుడు వాసవి వరప్రసాద్ దంపతులు, కుమారుడు ప్రవీణ్ కుమార్ సంధ్య దంపతులు ఆలయానికి వచ్చే భక్తులకు దాహార్తి తీర్చడానికి రూ.90 వేలతో మినీ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. సోమవారం ఆలయకమిటీ చైర్మన్ గొల్లవిల్లి సంజీవిరావు ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ దంపతులు,ముమ్మిన రమణబాబు, పడాల అప్పలనాయుడు,అప్పాన నాయుడు, జొన్నపల్లి నాగరాజు, కలిమి శివ, కలిమి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న చైర్మన్, దాతలు

రావికమతంలో చోరీ

ప్రజాశక్తి-రావికమతం: మండల కేంద్రంలో దుండ గులు చోరీకి పాలడ్డారు. గర్నికం సినిమా థియేటర్ ఎదురుగా బి.ఎన్ రోడ్డును ఆనుకొని ఉన్న ట్రాక్టర్ మెకానిక్ షెడ్‌లో ఉంచిన ట్రాక్టర్ ఇంజన్ వెనుక భాగంలో ఉన్న విడి భాగాలను ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. ఆదివారం రాత్రి జరిగిన చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ట్రాక్టర్ షాపు యజమాని రామచంద్రరావు తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు గస్తీ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

సరుకులు అందజేస్తున్న వెంకటేష్

సరుకుల పంపిణీ

ప్రజాశక్తి-నక్కపల్లి: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించు కొని నక్కపల్లి లో టిడిపి కార్యాలయంలో సోమవారం తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ముస్లీం సోదరులకు రంజాన్ తోఫా సరుకులను అందజేశారు. ముస్లీం సోదరులకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయంపూడి సర్పంచ్ రెడ్డి వరహాల బాబు తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ఆన్‌లైన్‌లోనే రైల్వే పాస్‌లు

ప్రజాశక్తి-కొత్తకోట: విభిన్న ప్రతిభా వంతులకు ఆన్‌లైన్‌లోనే రైల్వే పాస్‌లు అప్లై చేసుకునేందుకు రైల్వే శాఖ వెసులుబాటు కల్పించింది. ఇకపై రైల్వేపాసుల కోసం రైల్వే కార్యాలయాలు, స్టేషన్లు చుట్టూ తిరగకుండా ఇంటి నుండే రైల్వే పాస్ ఆన్లైన్లోనే పొందే ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు రైల్వేశాఖ ప్రత్యేక వెబ్సైట్ ప్రారంభించింది. ఈ సందర్భంగా మండలంలోని మేడివాడ హైస్కూల్ అసిస్టెంట్, ప్రత్యేక ఉపాధ్యాయుడు బొడ్డు మహాలక్ష్మి నాయుడు అందించిన వివరాలు... రైల్వే శాఖ ప్రత్యేక వెబ్సైట్లో పాసులతోపాటు యూనిక్ డిజబులిటీ ఐడి కార్డులు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఈ క్రింది వెబ్‌సైట్‌లోకి వెళ్లి రైల్వే పాస్‌కు అన్‌లైన్ వెబ్‌సైట్‌లో https:/// divyangjanid. indianrail.gov.in దరఖాస్తు చేసుకోవచ్చు. రైళ్లలో ప్రత్యేక సీట్లు కేటాయింపుతోపాటు ఛార్జీల్లోనూ రాయితీ ఇస్తోంది. గతంలో పాసులు తీసుకునేందుకు సంబంధిత పత్రాలు పట్టుకుని రైల్వేస్టేషన్ కు వెళ్లాల్సి వచ్చేంది. ఒకసారి వెళితే పని జరిగేది కాదు. మారుమూల గ్రామాల నుంచి స్టేషన్లు చుట్టూ తిరగాల్సి వచ్చేంది. అంగవైకల్యంతో బాధపడుతున్న వారు రైల్వేపాసుల కోసం ఇబ్బంది పడేవారు.ఇకపై అలాంటి ఇబ్బందులు ఉండవు. పాసు పొందడానికి రైల్వేశాఖ ప్రత్యేక వెబ్సైట్ ప్రారంభించింది. నూతన పాసులు కావాల్సిన వారితోపాటు పాత పాసులు రెన్యూవల్ చేయించుకోవాల్సిన వారు సైతం ఇక్కడ దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకుగాను పాస్పోర్ట్ సైజ్ ఫోటో, డాక్టర్ సర్టిఫికెట్ (రైల్వే సర్టిఫికెట్), సదరం సర్టిఫికెట్, బర్త్ సర్టిఫికేట్ (ssc marks), అడ్రెస్స్ (ఆధార్), ఫొటొ ఐడి ఉండాలని ఆయన తెలిపారు.



మహాలక్ష్మినాయుడు

గీతాలు ఆలపిస్తున్న భజన బృందం సభ్యులు

ఉపమాక రామాలయంలో సప్తాహం

ప్రజాశక్తి-నక్కపల్లి: మండలంలోని ఉపమాక మెరక వీధి కోదండ రామాలయంలో శ్రీనివాసా భజన భక్త సమాజం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం సప్తాహం (భజన) కార్యక్రమం ప్రారంభించారు. ఈనెల 6న ఆదివారం శ్రీరామనవమి పురస్కరించుకుని సీతారాముల కళ్యాణ మహెూత్సవం సందర్భంగా 7 రోజుల పాటు భజన కార్యక్రమం చేపట్టినందుకు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా గ్రామ తిరు వీధిలో శోభాయాత్ర నిర్వహించి భజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. 30 న ఉదయం ప్రారంభమైన భజన ఈనెల 6వ తేదీ ఉదయం 6 గంటల వరకు కొనసాగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 6న కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు. అన్న సమారాధన, ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహించ నున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

నక్కపల్లిలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

ప్రజాశక్తి -నక్కపల్లి: మండలంలోని ముస్లిం సోదరులు సోమవారం రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా పెదబోదుగల్లం ఈద్గా వద్దకు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ పండుగ సందర్భంగా ఒకరికొకరు ఆలింగనం చేసుకుని, శుభాకాంక్షలు తెలుపుకున్నారు.రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

ఫొటో రైటప్: నమాజ్ చేస్తున్న ముస్లిం సోదరులు...

మాడుగుల: మాడుగుల గ్రామంలో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు నిర్వహించారు. సోమవారం ఉదయం కమిటీ అధ్యక్షులు షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికి ఒకరు హత్తుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నంతరం స్థానిక శ్మశాన వాటికకు ముస్లిం సోదరులు చేరుకొని ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సెక్రటరీ షేక్ కాలేశా వల్లి, క్యాషియర్ షేక్ సులేమాన్, ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ హసేన్, నవాబ్ పెద్దలు ఇషాక్ వల్లి, షేక్ నజీర్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

వడ్డాది : నెల రోజుల ఉపవాస దీక్షలు అనంతరం బుచ్చయ్యపేట మండలం వడ్డాదిలో సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగను జరుపుకున్నారు. శారదా నది సమీపంలో ఉన్న మసీదుకు అధిక సంఖ్యలో ముస్లిములు తరలివచ్చి నమాజ్ చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని అల్లాకు ప్రార్ధనలు చేశారు. విశాఖ నరవ నుండి వచ్చిన మత గురువు షేక్ నజర్ ఆధ్వర్యంలో నెల రోజుల ఉపవాస దీక్షలను విరమించి ఆహారం స్వీకరించారు.ఈ సందర్భంగా మసీదును ప్రత్యేకంగా అలంకరించారు. ముస్లిములకు పలువురు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు

పరవాడ : పవిత్ర రంజాన్ పర్వదినాన్ని మండల వ్యాప్తంగా ముస్లిములు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గొల్లగుంట,చిన్నపాలెం, ఇస్లాంపేట, పెదపాలెం, దేవాడ, వాడచీపురుపల్లి, ఎన్‌టిపిసి తదితర ప్రాంతాల్లో సోమవారం ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రావాడ పంచాయతీ గొల్లగుంట గ్రామ ముస్లిములు చిన్నపాలెం ఈద్గాలో ప్రత్యేక నమాజ్‌లో పాల్గొన్నారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో చిన్నపాలెం మత గురువులు సబ్బీర్ హమ్మద్, మత పెద్దలు నసిరుల్లా ఖాన్(నన్ను), సుభాని, ఆన్సర్ ఆలీ, అబ్దుల్ రజాక్, ఫాజిలే హుస్సేన్, అబ్దుల్ జలీల్,యాసిన్, ఖలీల్, అక్బర్ బాషా, మిస్కిన్ ఆలీ,బషీర్ పాల్గొన్నారు.

కశింకోట :స్థానిక ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ నూరీ మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఈద్గా మైదానంలో రంజాన్ వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పరస్పరం అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు కార్యక్రమంలో నూరి మస్జిద్ కమిటీ సభ్యులు రహమతుల్లా ఎస్ ఎం ఎం అలీ ఎస్ కే బాబర్ ఎం ఏ రబ్బాని ఐ ఎం షరీఫ్ ముస్తఫా హాజీ హసన్ మాస్టర్ సాబ్ అబ్దుల్ రషీద్ ఖాన్ ఇంతియాజ్ మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు చింతలపాలెం మసీద్‌లో ముస్లిములు రంజాన్ ప్రార్థనలు చేశారు.

వడ్డాదిలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

దేవరాపల్లి : మండలంలోని కాశీపురం, సంజీవమెట్టలోని మసీదుల్లో రంజాన్ సందర్భంగా ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.నెలరోజుల ఉపవాస దీక్షలను విరమించారు.

ఎంవిపి కాలనీ: పవిత్రతకు, ప్రేమ, సేవా భావానికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఎంవిపి కాలని ఆల్ మదీనా మజీద్ ముఫ్తీ ఇమామ్ అబ్దుల్ ఖయూం పేర్కొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా నగరంలోని ఎంవిపి కాలని ఆల్ మదీనా మసీదులో ఆయన ఆధ్యాత్మిక ప్రసంగం చేసారు. ఈ కార్యక్రమంలో హాజీ మీర్ అబ్బాస్ హుస్సేన్, ఎగ్బల్ రహి అబ్బాస్, రిటైర్డ్ ఆర్టీవో ఏహెచ్. ఖాన్ ,యూత్ లీడర్ మదీనా పాల్గొన్నారు.

మూలపాలెంలో సీతారాముల కల్యాణరాట

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం తూర్పు నియోజకవర్గంలోని మూలపాలెం గ్రామం, ఎంవిపి కాలనీ సాగర తీరంలోని శ్రీశ్రీశ్రీ సీతారామ సాగర లింగేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని సోమవారం సీతారామ కల్యాణ రాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు. ఏప్రిల్ 5న సాయంత్రం ఉత్సవమూర్తుల ఊరేగింపు ఉంటుందని, 6న సీతారాముల కల్యాణం జరుగుతుందని, అన్న సమారాధన ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

బ్యాటింగ్ చేస్తున్న విజయ్

నర్సీపట్నంలో టి 20 పోటీలు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: నర్సీపట్నం శివపురం కాలేజీ గ్రౌండ్స్‌లో నర్సీపట్నం ప్రీమియర్ లీగ్ సీజన్-1 టి20 క్రికెట్ టోర్నమెంట్‌ను టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ, 2018లో ఇదే మైదానంలో 110 టీంలతో భారీ టోర్నమెంట్‌ను డే అండ్ నైట్ మ్యాచ్‌లుగా నిర్వహించామని గుర్తు చేశారు. ప్రతి టీంకు డ్రెస్ కోడ్‌తో పాటు క్రికెట్ కిట్‌ను కూడా అందజేసినట్లు వివరించారు. ఈ ఆటను స్పోర్టివ్‌గా తీసుకోవాలని, గెలుపోటములు సహజమని, ఎటువంటి గొడవలు లేకుండా స్నేహపూర్వకంగా ఆడాలని ఆయన సూచించారు. స్పోర్ట్స్ కోటాలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు నేవీ, పోలీస్, ఎయిర్ ఫోర్స్ వంటి విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి -నక్కపల్లి: ఈనెల 1వ తేదీన లబ్ధిదారులకు పింఛన్ నగదు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో డి. సీతారావంరాజు తెలిపారు. నక్కపల్లి పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచిన పింఛన్ నగదును సోమవారం మండల పరిషత్ కార్యాలయానికి తీసుకెళ్ళి, ఆయా గ్రామాల వారీగా పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఒకటవ తేదీన ఉదయం పింఛన్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు. శతశాతం పింఛన్ పంపిణీ చేపట్టాలన్నారు. ఆది, సోమవారాలు సెలవు దినాలు కావడంతో శనివారం బ్యాంకు నుండి నగదు డ్రా చేసి పోలీస్ స్టేషన్లో భద్రపరిచామన్నారు.

నగదు తరలిస్తున్న ఎంపిడిఒ

ర్యాలీ చేపడుతున్న క్రైస్తవులు

క్రైస్తవుల శాంతి ర్యాలీ

ప్రజాశక్తి -కోటవురట్ల: పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై సోమవారం క్రైస్తవ సోదరులు శాంతి ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రధాన కూడలి వద్ద మానవహారం నిర్వహించారు, ప్రవీణ్ మృతి పట్ల ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేపట్టి న్యాయం చేయాలని క్రైస్తవ సోదరులు నినాదాలు చేశారు.

బైకుల దగ్ధం కేసులో మహిళ అరెస్టు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : సింగ్ హోటల్ జంక్షన్ సమీపంలోని విశ్వనాథ కాలనీలో గ్రూప్ హౌస్ సెల్లార్‌లో శనివారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంలో 17 మోటార్ బైకులు పూర్తిగా దగ్ధమయ్యాయని, రూ.19 లక్షల మేర ఆస్తి నష్టం జరిగిందని, ఈ కేసులో ఓ మహిళను అరెస్టు చేశామని ఈస్ట్ సబ్ డివిజన్ ఎసిపి లక్ష్మణమూర్తి మీడియాకు తెలిపారు. సోమవారం టూ టౌన్‌లో ఆయన మాట్లాడుతూ జివిఎంసిలో పనిచేస్తున్న భరత్ అనే వ్యక్తి ఓ మహిళను నమ్మించి మోసగించాడని తెలిపారు. ఇటీవల భరత్ నూతన ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేశాడన్న విషయం తెలియడంతో ఆయనపై కోపంతో ఉన్న మహిళ సెల్లార్‌లో ఉన్న అతని బైక్‌కు నిప్పు పెట్టిందని, ఆ ప్రమాద తీవ్రతకు మిగిలిన వాహనాలూ దగ్ధమయ్యాయన్నారు. మహిళను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. సిఐ వివిసిఎం. ఎర్రంనాయుడు పాల్గొన్నారు.

పరమేశు బయోటెక్ రూ.50 లక్షలు విరాళం

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్: మానవ అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ నగరానికి వచ్చిన సందర్భంగా పరమేశు బయోటెక్ లిమిటెడ్ అధినేత ఆనంద స్వరూప్ అదావాని ఆయనను కలిసి రూ.50 లక్షల విరాళంను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యా రంగం,సంబంధిత మౌలిక సదుపాయాలు కల్పనకు స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్‌కు రూ.50 లక్షలు విరాళాన్ని ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యాభ్యాసం మెరుగుపరచడానికి సంస్థ అంకితభావాన్ని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యా అవకాశాలు, మౌలిక సదుపాయాలను పెంచడంతో పాటు,14 రాష్ట్రాలు 4 యూనియన్ భూ భాగాలలో, ఇతర దేశాలకు ఎగుమతులతో, పరమేశు బయోటెక్ లిమిటెడ్ గుర్తింపును తెలిపారు.

మంత్రి లోకేష్‌తో పరమేశు బయోటెక్ అధినేత

పట్టాలను పునరుద్ధరించాలి

- గిరిజన రైతుల నిరసన

నిరసన చేపడుతున్న రైతులు

ప్రజాశక్తి- రావికమతం: మండలంలో కవగుంట గ్రామ పంచాయతీలో మూడేళ్ల క్రితం జరిగిన రీ సర్వేలో రద్దు పరచిన పట్టాలను తక్షణమే పునరుద్ధరించాలని గ్రామానికి చెందిన బాధిత గిరిజన రైతులు గ్రామంలో సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజన రైతులు సమాల కళ్యాణం, బీరా దేవుడమ్మ, ఉరికిటి బంగారమ్మ, నమ్మి రామనాయుడు, దేవర మారమ్మ, నమ్మి రాము, రొబ్బా నాగరాజు, బీరా పరుశురాము, రబ్బా పార్వతమ్మ, రబ్బా దేవుళ్ళు, సిద్ధ పట్టాల నాయుడు, సిద్ధ లక్ష్మి, సిద్ధ ఈశ్వరరావు, చింతాడ ముసలి డోర, బర్నికాన అప్పలకొండ, దాసరి అచ్చియమ్మ మాట్లాడుతూ, కవగుంట గ్రామంలో కొంతమంది రైతులకు 16 ఏళ్ల క్రితం తాము సాగు చేసుకుంటున్న బంజరు భూములకు డిపట్టా, పాస్ పుస్తకం ఆన్లైన్ చేసి ప్రభుత్వం రైతులకు అందించిందన్నారు. గత మూడేళ్ల క్రితం గ్రామంలో జరిగిన రిసర్వే లో రెవెన్యూ అధికారులు, సర్వే యంత్రాంగం పలు అవకతవకులకు పాల్పడ్డార్నారు. ఈ విషయంపై ఉన్నత స్థాయి అధికారులు తప్పుకొని గ్రామస్థాయి వీఆర్వో వంటి చిన్న స్థాయి అధికారిని బలి పశువును చేసి సస్పెండ్ చేశారన్నారు. ఈ విషయమై సమగ్రమైన విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీటి పైన పలుమార్లు రెవిన్యూ సదస్సులు, జిల్లా కలెక్టర్కు, నర్సీపట్నం ఆర్డిఓ కు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవ పరిస్థితులు క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నప్పటికీ కనీసం స్పందన లేదన్నారు. పైసలకు కక్కుర్తి పడి అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారికి ఆన్లైన్, పాస్ పుస్తకాలు, మంజూరు చేయడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. కవగుంట గ్రామంలో 50 సంవత్సరాల క్రితం డి పట్టా, ఆన్లైన్ ఇచ్చిన రైతు భూమిని వేరొకరికి ఆన్లైన్, పాస్బుక్ ఇవ్వడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.

రైతుల పక్షాన పోరాటం: సిపిఎం

ఈ విషయమై అనకాపల్లి జిల్లా సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న పత్రిక ప్రకటన విడుదల చేశారు. గ్రామంలో ఎవరికైతే పట్టాలు రద్దు చేశారో వారందరికీ తక్షణమే పట్టాలు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన భూమి ఆన్లైన్లో నుంచి తొలగించి వేరొకరికి ఇచ్చిన వాటిని తక్షణమే సరి చేయాలన్నారు. ఎటువంటి ఆధారాలు లేకపోయినా వారి పేరున ఆన్లైన్, పాస్ పుస్తకాలు ఇచ్చిన వారిపైన తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో చలో అమరావతి కార్యక్రమం రైతులతో కలిసి చేపట్టక తప్పదని ఆయన హెచ్చరించారు. రెవెన్యూ యంత్రాంగం ఎందుకు తాత్సారం చేస్తున్నారో బయట పెట్టాలన్నారు. లేని పక్షంలో రైతుల పక్షాన పోరాటానికి సిద్ధమని ఆయన డిమాండ్ చేశారు.

మహిళా చట్టాల కోసం ..

పోరాడిన యోధురాలు మోటూరు ఉదయం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: దేశవ్యాప్తంగా మహిళల హక్కులు, రక్షణకు, చట్టాలు ఏర్పాటు చేయడం కోసం జరిగిన పోరాటంలో పాల్గొని పలు విజయాలు సాధించిన గొప్ప పోరాట యోధురాలు మోటూరు ఉదయం అని ఐద్వా జిల్లా కార్యదర్శి వై.సత్యవతి కొనియాడారు. ఐద్వా వ్యవస్థాపకురాలు మోటూరు ఉదయం వర్ధంతి కార్యక్రమం సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిర్వహించారు. ముందుగా ఉదయం చిత్రపటానికి పూలమాలవేసి ఐద్వా నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ, పోరాట యోధురాలు ఉదయం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 18 సంవత్సరాల పని చేశారన్నారు. మహిళా సమస్యలపై బుర్రకథ రూపంలో వివరిస్తూ గ్రామ గ్రామాన ప్రచారం చేస్తూ, పరిష్కార దిశగా పనిచేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘంగా ఏర్పడి 1981లో దేశవ్యాప్తంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఏర్పడిందన్నారు. ఆమె చేసిన కృషి కారణంగా అనేక చట్టాలు వచ్చాయన్నారు. ఆ చట్టాలు అమలుకై ఐద్వా దేశవ్యాప్తంగా పోరాడుతుందన్నారు. సమాన హక్కులకోసం, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవటం, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకొనేందుకు, సమాన పనికి సమాన వేతనం, విద్య వైద్యం ప్రభుత్వపరంగా ఉండాలని, ఇలా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు భారతి, పి.మణి,కె.కుమారి, సుజాత, బి.సత్యవతి, వర్కింగ్ ఉమెన్ కన్వీనర్ పి.మణి తదితరులు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న ఐద్వా నాయకులు

పౌష్టికాహార ప్యాకెట్ అందిస్తున్న దృశ్యం

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్ : నర్సీపట్నం ప్రాంతీయ గవర్నమెంట్ హాస్పిటల్‌లోశ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో సోమవారం 70 మంది గర్భిణీ స్త్రీలకు ప్రేమామృత ప్రసాదం (ప్రోటీన్ ఫుడ్) అందజేశారు. ఈ ప్రోటీన్ ఫుడ్ ను బైపురెడ్డి రాంబాబు, చింతల్లి దంపతుల ఆర్థిక సహకారంతో అందించాలని మందిరం కన్వీనర్ రామకృష్ణ మాస్టారు తెలియజేశారు. సత్యసాయిబాబా భక్తులు రాంగోపాల్ మాట్లాడుతూ, సత్యసాయి సేవలు మరువలేవని, ఉచిత విద్య, వైద్యం తో పాటు తాగునీటి సౌకర్యాన్ని అనేక గ్రామాల్లోనూ అందించారన్నారు.